RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 07 అక్టోబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:107

# ఫార్మా రంగంలో మరో మైలురాయి

తెలంగాణలో రూ.9 వేల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన అమెరికా కంపెనీ

హైదరాబాద్ లో ఎల్ లిల్లీ కంపెనీ మాన్యుఫాక్షరింగ్ హబ్

ఇక్కడి నుంచే ప్రపంచ స్థాయి ఔషధాల తయారీ.. సేవల విస్తరణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కంపెనీ ప్రతినిధుల కీలక చర్చలు



వార్తా 2 లో

## రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చండి

### సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కు భూసేకరణ వేగవంతం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- గత 30-40 సంవత్సరాల నుంచి రెవెన్యూ శాఖ తరపున వివిధ అవసరాల కొసం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూముల వివరాలు, వినియోగం, ప్రస్తుతం వాటి పరిస్థితి తదితర అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

వివిధ ప్రాజెక్టుల కోసం రెవెన్యూ విభాగం వేలాది ఎకరాల భూములను పలు విభాగాలకు ముఖ్యంగా ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖలకు కేటాయించిందని అయితే రాష్ట్ర విభజన తర్వాత ప్రాజెక్టులలో మార్పులు చేర్పులు జరగడం తో పాటు కొన్ని రద్దుకూడా అయ్యాయని ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని లెక్కలు తేల్చాలని అధికారులకు సూచించారు. గడచిన 30 సంవత్సరాలలో అటవీ శాఖకు రెవెన్యూ శాఖ కేటాయించిన భూమి ఎంత, అదేవిధంగా అటవీ శాఖ రెవెన్యూ శాఖకు కేటాయించిన భూమి ఎంత అనే వివరాలను రెండు శాఖలు సమన్వయంతో ఒక నివేదికను తయారుచేయాలని సూచించారు.

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయించేందుకు ప్రతిపాదించారని ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. అలాగే కేశవపురం త్రాగునీటి పథకం కోసం రెవెన్యూ శాఖ గతంలో అటవీశాఖకు 1030 ఎకరాల భూమిని కేటాయించింది. అయితే ఈ ప్రాజెక్ట్ రద్దయినందున సదరు భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు బదలాయింపునకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రిగారు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి , అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, పీసీ సిఎఫ్ , మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క పర్యటన



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికుల నేసిన చీరలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి తో కలసి పరిశీలించిన మంత్రి సీతక్క

చీరలు నెచే విధానం దగ్గరుండి పరిశీలించి కార్మికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే పంపిణీ చేస్తా%శీ..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర్ ఆదేశాలతో నేతన్నలకు 64 లక్షల చీరలు ఆర్డర్ చేయడం జరిగింది

ఈ రోజు నేతన్నలు పడుతున్న సుఖసంతోషాలను స్వయంగా చూడటం జరిగింది

రానున్న రోజుల్లో నేతన్నలకు మరిన్ని ఆర్డర్లు ఇస్తాం

నేతన్నలకు ఉపయోగ పడే యరన్ డిపో 50 కోట్లతో వేములవాడలో ఏర్పాటు చేయడం జరిగింది

గత ప్రభుత్వం పెట్టిన నేతన్న బకాయిలు ప్రజా ప్రభుత్వంలో తీర్చడం జరిగింది

కోటి మంది మహిళను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు

మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాంట్ ,ఆర్టీసీ బస్సులు,బస్సులో ఉచిత ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం..

వారికి ఆదాయాన్ని సమకూర్చడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది

మహిళా సంఘాల బలోపేతనికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది

మహిళా సంఘాల సభ్యులకు ఏక రూప దుస్తులను పంపిణీ చేస్తాం

నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది వారికి నిరంతరం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం

మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు,ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నాం..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నవంబర్ 11న :

### ఎన్నికల షెడ్యూల్ విడుదల సీఈవో సుధర్షన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 6: భారత ఎన్నికల కమిషన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికను నవంబర్ 11, 2025న నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

ఇటీవల మరణించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఖాళీ చేసిన స్థానాన్ని భర్తీ చేయడానికి ఈ ఉప ఎన్నిక జరగనుంది.

ఉప ఎన్నికను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్షన్ రెడ్డి తెలిపారు.

ఉప ఎన్నికకు సంబంధించిన గజెట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న వెలువడుతుంది. నామినేషన్ల దాఖలు చివరి తేదీ అక్టోబర్ 21, పరిశీలన అక్టోబర్ 22, వెనక్కి తీసుకునే గడువు అక్టోబర్ 24గా నిర్ణయించారు. ఓటింగ్ నవంబర్ 11న, లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది. మొత్తం ఎన్నికా ప్రక్రియ నవంబర్ 16, 2025 నాటికి పూర్తవుతుందని తెలిపారు.

ఉప ఎన్నికలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (EVMs) మరియు వీవీ ప్యాట్ (VVPAT) యంత్రాలను వినియోగించనున్నారు. అవసరమైన యంత్రాలు ఇప్పటికే పరీక్షించి సిద్ధం చేశామని, పోలింగ్ సాఫీగా జరగేందుకు అన్ని సాంకేతిక, భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ఓటర్లు తమ లిఓటరు గుర్తింపు కార్డు (%జూ×జ%)లితో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ప్యాన్ కార్డు, పెన్షన్ పత్రం వంటి గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చని ఎన్నికల అధికారులు తెలిపారు.

హైదరాబాద్ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చింది. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమకు ఉన్న క్రిమినల్ నేపథ్య వివరాలను పత్రికలు, టీవీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రకటించడం తప్పనిసరి అని కమిషన్ స్పష్టం చేసింది.

“జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉంది,” అని సీఈవో సి. సుధర్షన్ రెడ్డి అన్నారు. ఆయన ఓటర్లను తమ పేర్లు ఓటరు జాబితాలో ధృవీకరించుకుని, ఎన్నికల్లో సక్రియంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## చింతల్ లో చదరపు గజం భూమి రూ. 1.14 లక్షలు

### హాట్ కేకుల్లా అమ్ముడైన హౌసింగ్ బోర్డు భూములు

### హౌసింగ్ బోర్డుకు రూ.44.24 కోట్ల మేర ఆదాయం



హైదరాబాద్ అక్టోబర్ 6 తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో మరోసారి రికార్డు స్థాయి ధరలకు కొనుగోలు చేశారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్ లోని నివాస భూముల విక్రయాల నిమిత్తం సోమవారం నిర్వహించిన బహిరంగ వేలం ప్రక్రియలో చదరపు గజం భూమి ధర రూ.1,14,000 (లక్షా పధ్నాలుగు వేలు) పలికింది. 513 గజాల విస్తీర్ణంలోని హెచ్ ఐజి ఓపెన్ ప్లాట్ కు ఆఫ్ సెట్ ప్రైజ్ గా రూ.80 వేలు నిర్ధారించగా బహిరంగ వేలంలో చ.గజం రూ. 1.14 లక్షలకు కొనుగోలు చేసినట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. హెచ్ ఐ జి లోనే మరో 389 చ.గజాల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్ ను చదరపు గజానికి లక్ష రూపాయల ధర పలికిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

సోమవారం మొత్తం 18 ఓపెన్ ప్లాట్లు, 4 ఫ్లాట్ల విక్రయానికి బహిరంగ వేలం వేయగా హౌసింగ్ బోర్డుకు సుమారు రూ.44.24 కోట్ల మేర ఆదాయం వచ్చింది. 27 మంది బిడ్డర్లు పాల్గొన్న ఈ వేలం పాటలో చదరపు గజానికి సగటున రూ.91,947 ధరకు కొనుగోలు చేశారని ఆయన తెలిపారు.

కెబిహెచ్ బి , గచ్చిబౌలి పరిసరాల్లోని భూములకే అధిక ధరలు పలుకుతున్న నేపథ్యంలో చింతల్ ప్రాంతంలో కూడా చదరపు గజం ధర లక్ష రూపాయలు దాటడం విశేషం. నగరంలోని అన్ని ప్రాంతాల్లో నివాస భూములకు మంచి డిమాండ్ ఉందనడానికి ఇది నిదర్శనమని అంటున్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక టికెట్ బీసీ కి వచ్చే అవకాశం

### టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



రెండు మూడు రోజుల్లో టికెట్ ఖరారు చేసే అవకాశం

రేపు సీఎం తో చర్చించిన తర్వాత అభ్యర్థుల లిస్ట్ ఏఐ సీసీ కి పంపిస్తాం

ఉప ఎన్నిక లో ముగ్గురు ఇంచార్జి మంత్రులు రిపోర్టు ఆధారంగా అభ్యర్థి ఎంపిక ఉంటుంది

కంటోన్మెంట్ ఉప ఎన్నిక మాదిరి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక గెలిచి తీరుతాం

గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనకు తేడా సుస్పష్టం

జూబ్లీ హిల్స్ ప్రజలు అభివృద్ధి , సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టడం ఖాయం

మంత్రి పొన్నం వ్యాఖ్యలను వక్రీంకరించారు .అసత్యాలను ప్రచారాన్ని నమ్మకండి

డిసెంబర్ ఎండింగ్( చివరి) నాటికి పార్టీ పదవులు అన్ని భర్తీ

సుప్రీం కోర్టు తీర్పు ముందే ఊహించాం

త్వరలోనే కామారెడ్డి బహిరంగ సభ ఉంటుంది

రెండు మూడు రోజుల్లో ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ముగ్గురు మంత్రులతో కలిసి జూబ్లీ హిల్స్ లో బస్తీ బాట చేపడుతున్న

స్థానిక పరిస్థితుల బట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం,సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్

ఎంఐఎం మద్దతు గురించి చూడాలి

# ప్రజాబలం

**07 అక్టోబర్ 2025 మంగళవారం**

## పీఓకేలో తిరుగుబాటు భారత్ కి ఆయుధమా..

పాక్ ఆక్రమిత కశ్మర్ లో ఇప్పుడు ప్రజా తిరుగుబాటు జరుగుతోంది. ప్రజలంతా పాక్ ప్రభుత్వంపై తిరుగబడుతున్నారు. అన్నీ స్తంభించిపోయాయి. ప్రజల్ని కట్టడి చేయడానికి పాకిస్తాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని పంపింది. వారు ఆందోళనలపై కాల్పులు జరిపి కొంత మంది చనిపోవడానికి కారణం అయ్యారు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇప్పుడు పీవోకేలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది.తిరుగుబాటుదారులు పాకిస్తాన్ ప్రభుత్వం వద్ద 30కిపైగా డిమాండ్లు పెట్టారు. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం చర్చలకు కమిటీని నియమించిది. ఆ డిమాండ్లను తీర్చేంత శక్తి పాక్ ప్రభుత్వం వద్ద లేదు. ఏదో విధంగా టైంపాస్ చేయాలని.. ఘర్షణలు చెలరేగకుండా.. తిరుగుబాటును ఆపేయాలని అనుకుంటోంది. అక్కడ జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనపై భారత్ స్పందించింది. వాటికి పాకిస్తాన్ ను బాధ్యత వహించేలా చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఇటీవల ఆఫ్ఘన్ శివార్లలో సొంత దేశ ప్రజలపై సైన్యంతో మిస్సైళ్ల దాడి చేయించింది పాకిస్తాన్. ముప్పై మందికిపైగా చనిపోయారు. వారంతా టెర్రరిస్టులని పాక్ చెప్పుకుంది.ఓ వైపు బలూచిస్తాన్, మరో ఆఫ్ఘన్ సరిహద్దు ప్రాంతాలు, మరో వైపు పీవోకే ఇలా.. అన్ని వైపుల నుంచి పాకిస్తాన్ సమస్యలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో భారత్ పాకిస్తాన్ కు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఆ దేశం మళ్లీ ఉగ్రవాద కార్యకలాపాలను పెంచుతోందని .. ఈ సారి కుట్రలు చేస్తే ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తోంది.పహల్గాం దాడితో ఉగ్రవాదులపై ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత, పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి చర్చ జరుగుతోంది. కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుంది. భారతదేశంలో పీవోకేలో చేరాలనే డిమాండ్లు పెరిగాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పీవోకే అనేది భారత్‌లోని భాగమే. త్వరలోనే పీఓకే భారతదేశంలో మళ్లీ చేరుతుందని చెప్పారు. పీవోకే యుద్ధం ద్వారా కాకుండా, చర్చల ద్వారా దేశానికి తిరిగి వస్తుందని అనుకోవాలా? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నందుకు దేశ ప్రజలకు ఇది బాధాకరమైన విషయంగా మిగిలిపోయింది. గిల్గిట్ బాల్టిస్తాన్ నుంచి హుంజా లోయ వరకు భారతదేశంలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాం అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌ను తిరిగి తీసుకురావడం అనేది ప్రభుత్వం ప్రకటన మాత్రమేనా లేదా నిజంగా పీఓకేను తిరిగి భారత్‌లో విలీనం సాధ్యమవుతుందా అనే విషయాలపై రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన కొన్ని సమాధానాలను ఇచ్చింది. పీవోకే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం అంటే పాకిస్తాన్‌పై చర్చలకు ఒత్తిడి పెంచడం. మరోవైపు భారత ప్రతినిధులు ప్రపంచంలోని పలుదేశాలకు వెళ్లి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని.. దాని ద్వారా ప్రపంచానికి కలుగుతున్న నష్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరిస్తూ పాక్ పై దౌత్యపరంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. పీవోకేను తిరిగి తీసుకురావడానికి రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. మొదటి మార్గం చర్చలు జరపడం, రెండవ మార్గం సైన్యాన్ని రంగంలోకి దింపి యుద్ధం చేయడం. పీవోకేపై మాట్లాడటానికి పాక్ మీద ఒత్తిడి పెంచి చర్చలకు రప్పించాలని ప్లాన్ చేస్తోంది కేంద్రం. అది అంత సులభం కాదు.2019లో పార్లమెంట్‌లో అమిత్ షా పీవోకే గురించి ప్రకటన చేసినప్పుడు, దేశం మొత్తం భావోద్వేగానికి లోనైంది. పీవోకే భారత్ లోని ఓ ముక్క మాత్రమే కాదు, అది ముఖ్యమైన భాగం. గిల్గిట్ నుంచి బాల్టిస్తాన్ వరకు ఉన్న ప్రాంతం భూతల స్వర్గం లాంటిది.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భాగం మూడు భాగాలు అయింది. పాకిస్తాన్ ద్వారా చైనా ఆక్రమణలోకి వెళ్ళిన ఒక భాగం, దీనిని అక్సాయి చిన్ అని పిలుస్తారు. రెండవ భాగం గిల్గిట్ బాల్టిస్తాన్, మిగిలిన మూడవ భాగం పీవోకే. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని 5,180 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని చైనాకు ఇచ్చింది. రెండవ భాగం అంటే గిల్గిట్‌లో 14 జిల్లాలు ఉండగా, మిగిలిన భాగం పీవోకేలో 10 జిల్లాలు ఉన్నాయి.స్వాతంత్ర్యం సమయంలో జమ్మూ కాశ్మీర్ రాజు హరి సింగ్ వేరుగా ఉండాలని చెప్పకపోతే పాకిస్తాన్ కాశ్మీర్‌లోని ఈ భాగాన్ని ఆక్రమించేది కాదు. 1947లో విభజన తర్వాత కొన్ని రోజులకు పీవోకే ఏర్పాటు ప్రారంభమయింది. 1947 ఆగస్టు 12న హరి సింగ్ భారత్‌లోనూ, పాకిస్తాన్‌తోనూ ఉండనని నిర్ణయించుకున్నాడు. జమ్మూ కాశ్మీర్‌ను స్వతంత్ర ప్రాంతంగా ఉంచాడు. కానీ కొన్ని రోజుల తర్వాత పాకిస్తాన్ సైన్యం కాశ్మీర్‌లోకి చొచ్చుకువచ్చింది. 1947 అక్టోబర్ 22న – పాకిస్తాన్ గిరిజనులు ట్రక్కులలో కాశ్మీర్‌లోకి చొరబడ్డారు. అక్టోబర్ 23న జమ్మూ కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించారు. దాని తరువాత. పాకిస్తాన్ పాలనపై అసంతృప్తి, పీవోకేను ఉగ్రవాద కేంద్రంగా ఉపయోంచడం ఓ కారణం. ఆపరేషన్ సింధూర్లో లష్కు, జైష్ ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఎక్కువ భాగం పీవోకేలో ఉన్నాయి.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లో వారిపై వ్యతిరేకత వినిపిస్తున్న చిత్రాలు సర్వసాధారణం. పీవోకేలో ముజఫ్ఫరాబాద్, నీలం లోయ, మీర్‌పూర్, కోట్లీ వంటి ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలు చాలా అందంగా ఉంటాయి, కానీ పాకిస్తాన్ తమ స్వలాభం కోసం వాటి రూపురేఖలు మార్చింది. మీర్‌పూర్ నుండి భింబర్ లోయ వరకు నివసించే ప్రజలు పాకిస్తాన్ నుంచి విముక్తి పొంది శ్రీనగర్, సోనమార్గ్, గుల్మార్గ్ ప్రజల వంటి జీవితాన్ని కోరుకుంటున్నారు. ఇదంతా వ్యూహాత్మకమేనని అంచనా వేస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇటీవల .. పాకిస్తాన్ తీరుపై హెచ్చరికలు జారీ చేయడానికి కూడా ప్రత్యేకమైన వ్యూహం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకోవడం బీజేపీ ప్రభుత్వానికి దీర్ఘకాల లక్ష్యం. ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలి పెట్టేందుకు సిద్ధంగా లేదు. భారతదేశం వద్ద ఉన్న దానికంటే చైనా, పాకిస్తాన్ ఆక్రమణలో అధిక భూభాగం ఉంది. పాకిస్తాన్ పీవోకేలోని పెద్ద భాగాన్ని చైనాకు అప్పగించింది. దాంతో చైనా పాకిస్తాన్‌లో తమ ప్రభావాన్ని పెంచుకుంటూ భారత్ పై ఆధిపత్యం కోసం చూస్తోంది. రోడ్డు ద్వారా కొత్త మార్గాన్ని నిర్మిస్తోంది. చైనా గిల్గిట్ ద్వారా పాకిస్తాన్‌లోకి వెళ్తుంది. పీవోకే భారతదేశంలో చేరితే, అన్ని రకాల విభజన సమస్యల నుంచి ఉగ్రవాదం వరకు పరిష్కారం అవుతాయి. పీవోకే భారతదేశంలో చేరితే, పాకిస్తాన్, చైనా మధ్య సంబంధం బలహీనపడుతుంది. పీవోకే ద్వారా ఆ దేశాలు సహచరులుగా ఉన్నాయి. పీవోకే లభిస్తే, భారత సరిహద్దులు నేరుగా ఆఫ్ఘనిస్తాన్‌తో కలుస్తాయి.అయితే పీవోకేను స్వాధీనం చేసుకునే క్రమంలో దేశమంతా అలజడి రేగాలని కోరుకోవడం లేదు. సింపుల్ గా పనులు పూర్తి చేయాలని అనుకుంటోంది. ఆ దిశగానే జరుగుతున్న ప్రణాళికల్ని అమలు చేస్తున్నట్లుగా అనుకోవచ్చు

# ఫార్మా రంగంలో మరో మైలురాయి



తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎల్ లిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్ ను హైదరాబాద్లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ.9000 కోట్లు) భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎల్ లిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది.

సోమవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఎల్ లిల్లీ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు, ఎలి లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ చర్చల అనంతరం ఎల్ లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ హైదరాబాద్లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎల్ లిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్కు సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది.

కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

అమెరికాకు చెందిన ఎల్ లిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది.

ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎల్ లిల్లీ కంపెనీ కార్యకలాపాలున్నాయి. హైదరాబాద్లో ఈ ఏడాది ఆగస్టోనే గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ను ప్రారంభించింది.

పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు.

1965లో ఇందిరాగాంధీ హైదరాబాద్కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్ లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

హైదరాబాద్లో ఎల్ లిల్లీ కంపెనీ విస్తరణ తెలంగాణలో పరిశ్రమల విస్తరణ తీరును ప్రతిబింబిస్తుందని మంత్రి శ్రీధర్బాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిభావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తుందని అన్నారు. ఎల్ లిల్లీ విస్తరణ ఫార్మా రంగానికి కొత్త ఉత్తేజం అందిస్తుందని, ఇప్పటికే లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ వేగవంతమైన వృద్ధి సాధిస్తోందని అన్నారు.

# ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కళాసారథి కార్యకలాపాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష





హైదరాబాద్, అక్టోబర్ 6: పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ఇవాళ ఆర్ట్ గ్యాలరీ సాంస్కృతిక కళాసారథి సంస్థల అధికారులతో మాదాపూర్ లోని ఆర్ట్ గ్యాలరీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆర్ట్ గ్యాలరీని సమర్ధవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని, దాని నిర్వహణను మరింత మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు.

ఆర్ట్ గ్యాలరీని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. చిత్రకారులు, కళాకారులు దీనిని మరింత సద్వినియోగం చేసుకునేలా , కళా ప్రియులు, ప్రజలు, పర్యాటకులు ఎక్కువగా సందర్శించేలా ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు, ఈవెంట్లు నిర్వహించాలని శిశానిర్ధేశం చేశారు.

సాంస్కృతిక కళాసారథుల గురించి మాట్లాడుతూ, వారి వేతనాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాకారుల సేవలకు గౌరవం ఇవ్వడం ప్రభుత్వ ధర్మమని తెలిపారు.

అలాగే, కళాసారథి కార్యాలయంలో ఉన్న ఆడియో%-%వీడియో స్టూడియోలో సౌండ్ ప్రూఫింగ్ పనులను తక్షణమే చేపట్టాలని, అందుకోసం అవసరమైన కన్సల్టెంట్ నిపుణుడి సేవలను వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు.

అంతకుముందు మంత్రి జూపల్లి అర్ధ్ గ్యాలరీ, సాంస్కృతిక కళాసారథి కార్యాలయాలను సందర్శించారు.

ఈ సమీక్షలో ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నరసింహ రెడ్డి, సాంస్కృతిక కళాసారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ పాల్గొన్నారు.

# నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్

### డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 12,778 గుంతలను పూడ్చివేత



హైదరాబాద్, అక్టోబర్ 06, 2025: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. అక్టోబర్ 06 సోమవారం నాటికి నగరంలో మొత్తం 12,778 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 12,586 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 192 గుంతలకు మరమ్మతులు చేశారు.మిగిలిన గుంతలను సాధ్యమైనంత త్వరగా పూడ్చివేసేందుకు జిహెచ్ఎంసి ఇంజనీర్ విభాగం కృషి చేస్తుంది.




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** ఎగ్జిబిషన్ గ్రౌండ్ దగ్గర ఇందిరమ్మ క్యాంటీన్ ను ప్రారంభించిన రాఖేష్ జైస్వాల్ కార్పొరేటర్ జాంబాగ్ డివిజన్, మెట్టు సాయికుమార్ చైర్మన్ మత్స్య సహకార శాఖ ,డిప్యూటీ మూన్సిపల్ కమీషనర్ అబిడ్స్ 14డా॥ ఉమాప్రకాష్

# వైసీపీ సరెండర్ పాలిటిక్స్...

విజయవాడ, అక్టోబరు 6, ప్రతిపక్షంగా వైసీపీ పూర్తిగా విఫలమయింది. అసలు ప్రభుత్వంపై పోరాటం అనే మాటను మర్చిపోయింది. ఇంట్లో ఖాళీగా పడుకున్నారు? అంటే సరే భయం ..లేకపోతే ఇప్పుడు పోరాడి ప్రయోజనం ఏమీ లేదని అనుకుంటారు. కానీ ప్రభుత్వానికి మేలు జరిగే అంశాలపై పోరాడుతున్నారు. అలాంటి వాటిపై ఎంత ఎక్కువ చర్చ జరిగితే ప్రభుత్వానికి మేలు జరిగుతుందో అలాంటి అంశాలను ఎంచుకుని రాజకీయాలు చేస్తున్నారు. మెడికల్ కాలేజీల అంశంపై వైసీపీ చేస్తున్న పోరాటం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. టీడీపీ కోసం పోరాటం చేస్తున్నట్లుగా ఉందని సెటైర్లు వేస్తున్నారు.మెడికల్ కాలేజీలను ప్రైవేటు వరం చేస్తున్నారని జగన్ రెడ్డి అంటున్నారు. తాను కట్టించేశానని ? వాటిని అమ్మేస్తున్నారని అంటున్నారు. తాను కట్టించిన వాటిని చూసేందుకు ప్రత్యక్ష పర్యటనకు వెళు_న్నారు. ఆయన ఎంత మాత్రం కట్టించారో అందరూ చూశారు. ఇంకా పునాదులు కూడా దాటలేదు. భవనాలు కడితే సరిపోదు.. మెడికల్ కాలేజీ అంటే.. ఓ వ్యవస్థ ఉండాలి.. క్వాలిటీ విద్య ఉండాలి.. అవి లేకపోతే ఇంజినీర్లు వచ్చినట్లుగా డాక్టర్లు వస్తారు..కానీ ప్రయోజనం ఏమిటి?. ఈ మాత్రం సాధారణ ప్రజలకూ తెలుసు. ప్రభుత్వ ఆస్పత్రులు ఎలా ఉన్నాయో అందరూ చూస్తున్నారు. అదే ప్రైవేటులో ఉంచి పేదలకు ఉచితంగా సేవలు .. అతి తక్కువకు నాణ్యమైన వైద్యం అందించే ఏర్పాటు చేస్తే ఎంత బాగా ఉంటుందో ప్రజలకు తెలుసు. అందుకే వైసీపీ.. మెడికల్ కాలేజీల ఇష్యూకు ప్రజల్లో స్పందన లేదుఅదే సమయంలో వైద్య విద్య అనే దానికి చాలా మందికి డిస్ కనెక్ట్ అయిపోయారు. కేవలం డాక్టర్ టార్గెట్ పెట్టుకుని ఏళ్ల తరబడి ప్రయత్నించేవారు స్వల్పమే. అలాంటి వారికి ఇప్పుడు ఉన్న విధానం మంచిదే అనిపిస్తోంది. పీపీపీకి ఇచ్చినా అందులో ప్రభుత్వం చేతిలో పూర్తిగా ఉన్నప్పుడు ఉన్న కోటాలోనే సీట్ల కేటాయింపు ఉంటుంది. పేదలకు ఒక్క సీటు కూడా నష్టం జరగదు. జగన్ రెడ్డి ఇచ్చిన జీవో ప్రకారమే ఉంటాయి. మరి ఎక్కడ అన్యాయం జరుగుతుందన్నది వైసీపీ చెప్పలేకపోతోంది. ఇప్పుడు మెడికల్ కాలేజీల వల్ల ఏమైనా చర్చ జరిగితే.. పీపీపీ మంచిదే అన్న వైపే జరుగుతున్నాయి. ఇది వైసీపీ .. టీడీపీకి చేసిన మేలు.ఎక్కువ మంది ప్రజల్ని ప్రభావితం చేసే అంశాలపై రాజకీయం చేసి.. తమ బలం పెంచుకోవాలని ఏ ప్రతిపక్షమైనా అనుకుంటుంది. కానీ వైసీపీ తీరు భిన్నంగా ఉంది. ప్రభుత్వం చేసే పనుల్లో మంచి ఎక్కువగా ఉందని.. అందరికీ తెలిసేలా చేయడానికి.. చర్చ జరిగేలా చేయడానికి రాజకీయాలు చేస్తోంది. వైసీపీ ఇంతలా ఎందుకు సరెండర్ అవుతుందోనని .. కరుడు గట్టిన వైసీపీ నేతలు కూడా ఫీలవుతున్నారు. ఇలాంటి రాజకీయాలు చేయడం కన్నా.. ఇంట్లో పడుకోవడం మంచిదని అనుకుంటున్నారు.

జగన్ యూరప్ టూర్ ? ఈ సారి ఎంత మంది ?

జగన్ రెడ్డి వచ్చే వారం మూడు రోజుల షో చేసి యూరప్ వెళ్లబోతున్నారు. ఒక రోజు పార్టీ నేతల సమావేశంలో పాత స్క్రిప్ట్ చదవనున్నారు. మరో రోజు ఓ పెళ్లికి వెళ్లి సీఎం సీఎం నినాదాలు చేయించుకోనున్నారు. మరో రోజు అనకాపల్లిలో తాను కట్టేశానని చెప్పుకుంటున్న మెడికల్ కాలేజీని చూసి రానున్నారు. ఆ తర్వాత యూరప్ పర్యటనకు వెళ్తారు. నెలాఖరులోనే వస్తారు. అయితే ఈ సారి ఆయన పర్యటనలో ఉండగా ఎంత మంది ఎంపీలు రాజీనామా చేయబోతున్నారు అనే చర్చ ప్రారంభమయింది.గతంలో ఆయన ఓ సారి విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు విజయసాయిరెడ్డి గుడ్ బై చెప్పారు. అంతకు ముందు ఇద్దరు ఎంపీలు అలాగే రాజీనామా చేశారు. ఈ సారి యూరప్ పర్యటనకు వెళ్తూంటే ఎవరు గుడ్ బై చెప్పబోతున్నారన్న గుసగుసలు అందుకే ప్రారంభమయ్యాయి. రాంకీ సంస్థల యజమాని.. జగన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు ఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి పై గతంలోనే ప్రచారం జరిగింది. కానీ ఆగిపోయారు. పెద్దగా ఖండించలేదు. అలాగే మరో ఇద్దరు ఎంపీలపైనా అనుమానాలు ఉన్నాయి.తన పార్టీ నేతల్ని జగన్ రెడ్డే బీజేపీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. బీజేపీ దగ్గర నుంచి వ్యక్తిగతంగా ప్రయోజనాలు పొంది.. ఇలా ఎంపీలను ఆ పార్టీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. జగన్ దేశంలో లేకపోతే సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు చేయాల్సిన రాజకీయాలు చేస్తారు. అందుకే.. ఖచ్చితంగా కొన్ని కీలక పరిణామాలు ఉంటాయని మాత్రం గట్టిగా నమ్ముతున్నారు

# జనంలోకి జనసేన

విజయవాడ, అక్టోబరు 6, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నజనసేన పార్టీ, సంస్థాగత బలోపేతంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ దిశగా పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. కేవలం ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి, రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడానికి త్రిశూల వ్యూహం అమలు చేయాలని ఆయన తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు పలువురు పార్టీ కీలక నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక అంశాలను పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడంలో భాగంగా, ప్రతి ఐదు నియోజకవర్గాలకు ఒక ఎమ్మెల్యేను ఇన్ ఛార్జ్ గా నియమించారు. ఈ ఇన్ ఛార్జ్‌లు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేయడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో సహాయపడటం వంటి ముఖ్య బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. కేవలం జనసేన పార్టీ బలోపేతం గురించే కాకుండా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఇచ్చిన హామీలు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చూడటం, పారదర్శక పాలన అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం దీని ఉద్దేశం. ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని పవన్ సూచించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం ఈ పర్యటనల ముఖ్య లక్ష్యం.పార్టీ బలోపేతానికి పవన్ కల్యాణ్ త్రిశూల వ్యూహం రూపొందించారు. ఇది మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంది. మొదటిది ప్రభుత్వపరమైన సమన్వయం. జనసేన నేతలు, కార్యకర్తలు క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కేడర్ పని చేయాలి. రెండోది సంస్థాగత పటిష్టత. నియోజకవర్గాల ఇన్ ఛార్జ్‌ల నియామకం ద్వారా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం ఇందులో ఓ భాగం. బూత్ స్థాయి కమిటీల వరకు క్రియాశీలకంగా ఉండేలా చూడాలని, యువతను, మహిళలను పార్టీలోకి ఆహ్వానించి, వారికి తగిన బాధ్యతలు అప్పగించాలని సూచించారు. మూడోది జనంలోకి జనసేన. పవన్ కల్యాణ్ స్వయంగా జిల్లాల్లో పర్యటించడం ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోవాలనుకుంటున్నారు. గతంలో వారాహి విజయ యాత్ర స్ఫూర్తితో మరింత విస్తృతంగా ప్రజలతో మమేకం కావడం ఈ వ్యూహంలో భాగం.ప్రభుత్వంలో కీలక బాధ్యతలు, మరోవైపు సినిమా రంగంలో కమిట్‌మెంట్ల కారణంగా పవన్ కల్యాణ్ బిజీగా ఉంటున్నారు. ఇకపై కొంత సమయాన్ని జనం కోసం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల నుంచే పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనల్లో ఆయన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, పార్టీ కార్యకర్తలతో, సామాన్య ప్రజలతో నేరుగా సమావేశం కానున్నారు. తన బాధ్యతలను సమర్థవంతంగా సమన్వయం చేసుకుంటూ, పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని పవన్ కల్యాణ్ గట్టి సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన పార్టీని కేవలం కూటమిలో భాగస్వామిగానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్ణయించగలిగే ఒక బలమైన శక్తిగా నిలబెట్టాలనే లక్ష్యంతో పవన్ కల్యాణ్ అడుగులు వేస్తున్నారు. మరి సంస్థాగత మార్పులు, క్షేత్ర స్థాయి పర్యటనలతో కూడిన ఈ సమన్వయ వ్యూహం జనసేనకు రాబోయే రోజుల్లో ఏ విధంగా ఫలితాలనిస్తుందో చూడాలి.

# వ్యూహం లేని ప్రచారం..

విజయవాడ, అక్టోబరు 6, వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రస్తుతం తగిన వ్యూహం లేకుండా ముందుకెళ్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆత్రుతతో, సరైన ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్న కొందరు సోషల్ మీడియా కార్యకర్తల చర్యలు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ఒక శక్తివంతమైన ఆయుధంగా మారిన నేపథ్యంలో వైసీపీ దానిని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వైసీపీ ఆవిర్భావం నుంచే సోషల్ మీడియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. 2014 నుండి 2019 వరకు పార్టీ సోషల్ మీడియా సైనికులు ఆన్‌లైన్ వేదికలపై తీవ్రమైన ప్రచారం చేశారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పులను వెలికి తీసి, ప్రజల్లో పార్టీకి విశ్వాసం పెంచే దిశగా కృషి చేశారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో వైసీపీ భారీ విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా విభాగం నియంత్రణ తప్పినట్లుగా కనిపించింది. పార్టీ ఆధీనంలో ఉన్న పేజీల్లో అసభ్య పదజాలం, అనవసర విమర్శలు, నిర్ధారణలేని సమాచారం ఎక్కువగా రావడం ప్రారంభమైంది. దీని వల్ల పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది.2024 ఎన్నికల్లో వైసీపీ ఎదుర్కొన్న తీవ్ర పరాజయానికి కూడా సోషల్ మీడియా దుర్వినియోగం ఒక కారణమని అనేక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల తరువాత కూడా కొందరు పాత అలవాట్లను వదలకపోవడం వల్ల పోలీసులు కేసులు నమోదు చేయడం, అరెస్టులు జరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ అధినాయకత్వం సోషల్ మీడియా కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, "హద్దులు దాటొద్దు" అని హెచ్చరించినప్పటికీ, కొందరు మాత్రం అభిమానంతో, ఆవేశంతో చేస్తున్న పోస్టులు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయిఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దీనికి ఉదాహరణలుగా నిలిచాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులపై వైసీపీ సోషల్ మీడియా వర్గాలు ప్రచారం చేయగా, ఇతర రాష్ట్రాల ఫొటోలను వాడడం వల్ల విమర్శలు ఎదురయ్యాయి. అలాగే ఆసియా కప్ సందర్భంగా క్రికెటర్ తిలక్ వర్మ (తో జగన్ ఉన్నట్లు ఒక ఫొటోను వైరల్ చేయడం తీవ్ర విమర్శల పాలైంది. అసలు ఆ ఫొటో నిజం కాదని బయటపడటంతో ప్రభుత్వం అనుకూల మీడియా వైసీపీపై ఫేక్ ప్రచారం చేస్తున్నదని దాడి చేసింది.ఈ సంఘటనల వల్ల పార్టీ సోషల్ మీడియా విభాగం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం సరైన మార్గనిర్దేశం ఇవ్వకపోవడంతో జగన్‌కి తెలియకుండానే ఆయన ప్రతిష్ఠ దెబ్బతింటోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ సోషల్ మీడియా నిర్వహణపై కఠిన నియంత్రణలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

# మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను

రాజమండ్రి, అక్టోబరు 6, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీ వర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలు తమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా "మహిళా పార్టీ" అనిపించుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే "సూపర్ సిక్స్" కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, "తల్లికి వందనం" పథకాలను అమలు చేస్తున్నారు. దసరా సందర్భంగా మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం.అవి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకితభావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# రియల్ రంగానికి బూమ్...

విశాఖపట్టణం, అక్టోబరు 6 ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తోంది. భవన నిర్మాణ , లేఅవుట్ ఆమోదాల సరళీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ, అమరావతి అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, భూ వివాదాల తగ్గింపు వంటి అనేక చర్యలు తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ఏపీ భవన నియమాలు-2017 , ఏపీ భూమి అభివృద్ధి నియమాలు-2017లో మార్పులు తీసుకుని, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసింది. లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పును 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించారు. గేటెడ్ కమ్యూనిటీలకు , హై-రైజ్ భవనాలకు ఆమోదాలు సరళీకరించారు. 30 మీటర్లకు పైబడిన భవనాలకు మాత్రమే పర్యావరణ డెక్ అనుమతులు అవసరం, ఐదు అంతస్తులకు దిగువ భవనాలకు ఆమోదాలు అవసరం లేదు. 500 చదరపు మీటర్లు మించిన ప్లాట్లలో సెల్లార్లు నిర్మించవచ్చు. టీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు, సబ్-రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు.దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకు ఏకీకృత సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇది బిల్డర్లకు సమయాన్ని ఆదా చేస్తుంది. హై-రైజ్ భవనాలకు సడలింపులు, నాన్-హై-రైజ్ భవనాల ఎత్తును 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, రెపో రేట్ కట్‌తో హౌసింగ్ లోన్లు చౌకగా దొరకడం మరింత మేలు చేస్తోంది.నాలా చట్టాన్ని రద్దు చేసి, వ్యవసాయ భూములను నాన్-అగ్రికల్చరల్ ఉపయోగాలకు మార్చడానికి సౌలభ్యం కల్పించారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, హైవేల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ నిర్ణయాలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం 2025లో 15-20 శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనాలు మార్కెట్ వర్గాలు వేస్తున్నాయి.

## ముద్రగడకు కీలక పదవి...

కాకినాడ, అక్టోబరు 6 వైసీపీలో పార్టీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభానికి జగన్ పెద్దబాధ్యతలను అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న కాలంలో ఆయనకు పార్టీలో కీలకమైన పదవి ఇస్తారని అంటున్నారు. ప్రధానంగా కాపు సామాజికవర్గం ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ముద్రగడకు కీలక పదవి ఇవ్వాలని జగన్ ఇప్పటికే నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో బాధపడుతూ కొన్నాళ్లు ఇబ్బందిపడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. కిర్లంపూడిలోని ఆయన సొంత నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. రెండు మూడు నెలల్లో ఆయన యాక్టివ్ అయినవెంటనే ముద్రగడకు కీలక బాధ్యతలను అప్పగిస్తారని అంటున్నారు.... ఇప్పటికే శాసనమండలిలో విపక్ష నేతగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను నియమించారు. ఆయన కూడా కాపు సామాజికవర్గమే.అయితే ఆయన ఉత్తరాంధ్ర జిల్లా నేతగానే గుర్తిస్తారు. ప్రధానంగా ఎక్కువ స్థానాలున్న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలపై బొత్స సత్యనారాయణకు పట్టు లేదు. దీంతో ముద్రగడకు ముఖ్యమైన పదవిని అప్పగించి ఆ రెండు జిల్లాల్లో పర్యటించేలా జగన్ వర్క్ అవుట్ చేస్తున్నారని సమాచారం. రెండు జిల్లాల్లోని అన్ని నియోజకర్గాలను ముద్రగడ తిరగడమే కాకుండా ఇటీవల జరిగిన పరిణామాలను కూడా వివరించేందుకు ముద్రగడను ఉపయోగించుకోవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ముద్రగడ తో కొంత ఈ రెండు జిల్లాల్లో పార్టీకి హైప్ వస్తుందని భావిస్తున్నారు. .. ఇటీవల అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చిరంజీవి చేసిన వ్యాఖ్యలతో పాటు.. తర్వాత చిరంజీవి చేసిన ప్రకటన కూడా కాపు సామాజికవర్గంలోకి బలంగా వెళ్లింది. కాపు సామాజికవర్గంలో అత్యధిక మంది నందమూరి బాలకృష్ణ మీదనే అసంతృప్తిగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఇది కూటమిపై పడు?తుందా? ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై దాని ప్రభావం ఉంటుందన్న అభిప్రాయంతో వైసీపీ ఉంది. చంద్రబాబు నాయుడు సభలో ఉండి చిరంజీవి చేసిన వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించకపోవడం, పవన్ కల్యాణ్ కూడా చిరుపై చేసిన వ్యాఖ్యలపై రెస్పాండ్ కాకపోవడంతో ఉన్న అసంతృప్తిని ముద్రగడ ద్వారా క్యాష్ చేసుకోవాలన్నది జగన్ ఆలోచనగా ఉంది. మరి జగన్ ఆ రెండు జిల్లాలకు సంబంధించి ఎలాంటి పదవి ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# చిన్నమ్మకు ఇంకా టైముందా..



రాజమండ్రి, అక్టోబరు 6 రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరికి ఇప్పట్లో పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ఆమె కేంద్ర మంత్రి పదవి వస్తుందని అనుకున్నారు. కానీ నర్సాపురం పార్లమెంటు సభ్యుడు శ్రీనివాసవర్మను కేంద్ర మంత్రివర్గంలోకి అనూహ్యంగా తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీకి మాత్రం రెండు పదవులు లభించాయి. తెలంగాణలో ఎనిమిది స్థానాలను గెలవడంతో ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ఏపీలో మూడు పార్లమెంటు స్థానాలు దక్కడంతో ఒకే ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. కేంద్ర మంత్రి వర్గ విస్తరణ జరిగినప్పటికీ పురంద్రీశ్వరికి అవకాశం లభించదన్నది ఆమెకు తెలియంది కాదు... ఎందుకంటే టీడీపీ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న గుంటూరు పార్లమెంటుసభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ప్రధాన కారణం. ఆయనను కేంద్ర మంత్రి వర్గం నుంచి తప్పించే ఛాన్సులు అయితే లేవు. ఎందుకంటే పెమ్మసాని లోకేశ్ కు, చంద్రబాబుకు అత్యంత ఆప్తుడు. ఆయన అమెరికాలో ఆర్థికంగా స్థిరపడి కూడా తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీలో చేరారు. పెమ్మసాని కమ్మ సామాజికవర్గం కావడంతో ఇకపురంద్రీశ్వరికి ఆకోటాలో మంత్రివర్గంలో చోటు దక్కుతుందని రాజకీయాలు తెలిసిన వారు ఎవరూ అనుకోరు. ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరిని కేంద్ర కేబినెట్ లో ఒకే రాష్ట్రం నుంచి చేర్చుకునే అవకాశం లేదు. అందుకేపురంద్రీశ్వరికి భవిష్యత్ లోనూ కేంద్ర మంత్రి పదవి దక్కదు... ఇక జాతీయ అధ్యక్ష పదవి అనికొన్నాళ్లు పురంద్రీశ్వరి పేరు వినిపించింది. అయితే నరేంద్ర మోదీ, అమిత్ షాలు ఆ పదవిని పురంద్రీశ్వరికి అప్పగిస్తామని అనుకోలేమని పార్టీ నేతలే చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు అనేక సార్లు బీజేపీతో కటీఫ్ చెప్పి బయటకు వెళ్లడం, చంద్రబాబుకు పురంద్రీశ్వరికి స్వయానా వదిన కావడంతో జాతీయ అధ్యక్ష పదవి కూడా దక్కుతుందని అనుకోలేం. అలాగే లోక్ సభలో కూడా అత్యున్నత పదవి లభిస్తుందని ఊహాగానాలు వినిపించినా అవి అంతవరకే పరిమితమవుతాయంటారు. మొత్తం మీద చిన్నమ్మకు ఈ టర్మ్ లో మాత్రం ఎటువంటి పదవులు.. ఇటు ప్రభుత్వంలో కానీ, అటు పార్టీలో కానీ దక్కే అవకాశాలు లేవన్నది పార్టీ నేతలే బహిరంగంగా అంటున్నారు. మరి పురంద్రీశ్వరికి పదవి దక్కాలంటే వచ్చే ఎన్నికల వరకూ ఆగాల్సిందేనంటున్నారు.

# కనకదుర్గ గోల్డ్ లోన్ బాధితుల ధర్నా

ఏలూరు చింతలపూడి కనకదుర్గ గోల్డ్ లోన్ లో మోసపోయిన బాధితులు ధర్నా చేసారు. దొంగతనం జరిగి నెల రోజులు అయిది మాకు న్యాయం చేయాలి అంటూ రోడ్ ఎక్కినా బాధితులు అధికారులు కనీసం సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తు రోడ్ పైన కూర్చొని ధర్నా చేసారు.

# పెద్దిరెడ్డి ఫ్యామిలీ దూరమౌతోందా

కడప, అక్టోబరు 6 జైలు నుంచి విడుదలైన మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని ఎందుకు కలవలేదు? జగన్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఎందుకు తన ఇంటికి పిలవలేదు? పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సడన్ గా ఎందుకు ప్రెస్ మీట్ పెట్టారు? చంద్రబాబుతో ఎటువంటి ఒప్పందం లేదని ఎందుకు చెప్పారు? చివరివరకు జగన్మోహన్ రెడ్డి తోనే తాము నడుస్తామని ఎందుకు ప్రకటించారు? చంద్రబాబు తమను వేధిస్తున్నారని ఎందుకు చెప్పారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. పెద్దిరెడ్డి కుటుంబం అంటేనే చంద్రబాబుకు ప్రత్యర్థి. ఆపై దశాబ్దాల వైరం. అదే పెద్దిరెడ్డి వైయస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. రాజశేఖర్ రెడ్డి తో మంచి అనుబంధము ఉంది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రయాణంలో అడుగులు వేసింది ఈ కుటుంబం. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తరువాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి జగన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. అయితే సడన్ గా ఈ పరిణామాలు ఏంటి? అనేది పొలిటికల్ వర్గాల్లో ఒక రకమైన చర్చ. వరుసగా జరుగుతున్న పరిణామాలతో ఏదో జరుగుతోందన్న అనుమానాలు మాత్రం పెరుగుతున్నాయి.జగన్మోహన్ రెడ్డి కోసం పరితపించారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి( అప్పట్లో కాంగ్రెస్ లో ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని తీవ్రంగా వ్యతిరేకించి.. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడ్డారు. రాయలసీమ మొత్తాన్ని జగన్మోహన్ రెడ్డి కంట్రోల్లో పెట్టే విధంగా పావులు కదిపారు పెద్దిరెడ్డి. అందుకే జగన్మోహన్ రెడ్డి సైతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. అయితే 2024 ఎన్నికల ఫలితాలు జగన్మోహన్ రెడ్డిని ఆశ్చర్యపరిచాయి. పెద్దిరెడ్డి పై అనుమానం పెంచాయి. రాయలసీమ మొత్తం కూటమి ప్రభంజనం సృష్టిస్తే.. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఎలా గెలిచింది అన్నది జగన్మోహన్ రెడ్డిలో పుట్టుకొచ్చిన అనుమానం. ఏదైనా మ్యాచ్ ఫిక్సింగ్ ఉందా? అన్నంతగా అనుమానం పెరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇవి క్రమేపి పెరుగుతూ వచ్చాయి. పెద్దిరెడ్డి కుటుంబాన్ని జగన్ దూరం చేసుకునే పరిస్థితి వచ్చినట్లు బయట ప్రచారం జరుగుతోంది.అయితే ఈ మొత్తం పరిణామాల వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు అన్నది ప్రధాన ఆరోపణ. బయట కూడా అదే ప్రచారం సాగుతోంది. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు, పార్టీలో నెంబర్ 2 స్థానానికి ఎదిగిన నేతలను.. ఒక పద్ధతి ప్రకారం బయటకు పంపించడంలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఉందన్నది ఒక అనుమానం. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆధిపత్యాన్ని సహించలేకపోయారట సజ్జల. పైగా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవహారాలన్నీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చూసేవారు. పార్టీ కోసం తాము కష్టపడితే ఆర్థికంగా పెద్దిరెడ్డి కుటుంబం బలోపేతం అయింది అన్నది సజ్జలలో ఉన్న అనుమానం అని వైసిపి వర్గాలు అంతర్గత చర్చల్లో చెబుతుంటాయి. అందుకే ఒక వ్యూహం ప్రకారం జగన్మోహన్ రెడ్డిలో అనుమానాలు పెంచడంలో సజ్జల రామకృష్ణారెడ్డి సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. అందుకే లిక్కర్ కుంభకోణం జరిగిన తర్వాత పూర్తిగా సీన్ మారినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని రకాల ఒప్పందాలు జరిగినట్లు.. కూటమి ప్రభుత్వానికి పెద్దిరెడ్డి కుటుంబం సరెండర్ అయినట్లు ఒక కొత్త ప్రచారం పుట్టుకొచ్చింది. ఇవన్నీ పెద్దిరెడ్డి కుటుంబానికి తీవ్ర మనస్తాపానికి గురిచేసినట్లు తెలుస్తోంది. అయితే ఒకే ఒక్క వ్యూహంతో వైసీపీలో పెద్దిరెడ్డి ప్రత్యర్థులు ప్రచారం మొదలు పెట్టినట్లు సమాచారం. ఆయన ముందు ఏకైక ఆప్షన్ బిజెపి అన్నట్టు ఒక సీన్ క్రియేట్ చేసినట్లు తెలుస్తోందిగన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ను స్వయంగా జైలుకు వెళ్లి పరామర్శించారు జగన్మోహన్ రెడ్డి. అటు తరువాత ఆయన బెయిల్ కోసం కూడా న్యాయ సహాయం చేశారు జగన్ మోహన్ రెడ్డి. జైలు నుంచి బయటకు వచ్చాక తన ఇంటికి పిలిపించుకొని మరి వల్లభనేని వంశీని పరామర్శించి ధైర్యం చెప్పారు. కానీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విషయంలో అలా చేయలేదు. కనీసం పరామర్శించలేదు. తన ఇంటికి పిలవలేదు. అదే సమయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారు. తమను చంద్రబాబు వేధించారని.. అతనితో ఎటువంటి ఒప్పందాలు లేవని తేల్చి చెప్పారు. అంతటితో ఆగకుండా జగన్మోహన్ రెడ్డి తోనే చివరి వరకు ప్రయాణం అని ప్రకటించారు. ప్రత్యేకంగా ఈ ప్రకటన చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే జగన్ తో పెద్దిరెడ్డి కుటుంబానికి ఆ స్థాయిలో సాన్నిహిత్యం ఉంది. ఎప్పుడైతే మిథున్ రెడ్డి ఆ ప్రకటన చేశారు తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం పెరిగింది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్లో సజ్జల వైపే అందరి వేళ్ళు చూపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# చలాన్లు పెండింగ్ ఉంటే వెహికిల్ సీజ్




న్యూఢిల్లీ, అక్టోబరు 6,(న్యూస్ పల్స్) రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా.. ఎన్ని కఠిన నిబంధనలు విధించినా ప్రమాదాలు తగ్గడం లేదు. వివిధ కారణాలతో వాహనదారులు రూల్స్ అతిక్రమిస్తున్నారు. జరిమానా విధించినా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో జరిమానా వసూలుతోపాటు వాహనదారుల్లో మార్పు కోసం మరికొన్ని కఠిన నిబంధనలు తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. మోటారు వెహికిల్స్ రూల్స్?1989లో కేంద్రం ప్రతిపాదించిన సవరణలు రవాణా నియంత్రణలో కొత్త పద్ధతులను తీసుకురావడం లక్ష్యంగా ఉన్నాయి. ఇప్పటి వరకు చలాన్ చెల్లించడానికి ఇచ్చిన 90 రోజుల గడువును 45 రోజులకు తగ్గించాలని నిర్ణయించారు. నిర్ణీత గడువులో చెల్లించని వాహనాలు సీజ్ చేసే అధికారం అధికారులకు లభించనుంది.కొత్త నిబంధనల ప్రకారం ఐదుకుపైగా ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదైతే డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. తరచూ నిబంధనలు అతిక్రమించే డ్రైవర్లను నియంత్రించడానికి ఇది సమర్థమైన చర్యగా భావిస్తున్నారు.చలాన్ చెల్లింపులో ఆలస్యం జరిగితే, ఆ వాహనంపై ఏ రకమైన రిజిస్ట్రేషన్, బీమా లేదా విక్రయ లావాదేవీలు చేయడం సాధ్యంకాదని తాజా ముసాయిదా నిబంధనలు చెబుతున్నాయి. ఇది చట్టం సక్రమంగా అమలుకు దోహదం చేస్తుంది.ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఇప్పటి కంటే వేగంగా పరిష్కరించేందుకు, ఘటన చోటు చేసుకున్న మూడు రోజుల్లోపు నోటీసు జారీ చేయడం తప్పనిసరి కానుంది. ఈ చర్యతో వ్యవస్థ పారదర్శకంగా, సమయపాలనతో నడవడం సులభమవుతుంది.ప్రతిపాదనలు తుది రూపం దాల్చే ముందు, వీటిపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించాలని కేంద్రం నిర్ణయించింది. సూచనలు లేదా అభ్యంతరాలు ఉన్నవారు రవాణాశాఖ అదనపు కార్యదర్శికి పంపించవచ్చని తెలిపింది.రోడ్డుపై క్రమశిక్షణ పెంచడం, ట్రాఫిక్ ఉల్లంఘనలు తగ్గించడం కొత్త నిబంధనల ప్రధాన లక్ష్యం. వాహనదారుల్లో చట్టపరమైన అవగాహన, బాధ్యత పెంచడం ద్వారా ప్రమాదాల శాతం తగ్గించాలనే ప్రభుత్వ ఆశయం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే, ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ కఠినతరం కావడంతోపాటు, నగరాల్లో క్రమశిక్షణ గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

# రాహూల్ ఆరు రోజులు...కొలంబియా టూర్... ఏం చేస్తున్నారు... మిలియన్ డాలర్ల ప్రశ్న



న్యూఢిల్లీ, అక్టోబరు 6,(న్యూస్ పల్స్) కాంగ్రెస్ పార్టీ అగ్రనేత.. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ముని మనుమడు.. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ మనుమడు.. రాహుల్ గాంధీ. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత. చాలాకాలంగా రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనలు గోప్యంగా ఉంచుతున్నారు. భారత వ్యతిరేక శక్తులతో విదేశాల్లో సమావేశం అవుతున్నారు. తాజాగా రాహుల్ ఆరు రోజులుగా విదేశంలో ఉంటున్నారు. ఆయన కార్యకలాపాలపై స్పష్టత లేకపోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. కొలంబియాలోని ఒక విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన చర్చ వీడియో మాత్రమే బయటకు రావడంతో, మిగతా అంశాలు గోప్యంగానే ఉన్నాయి.రాహుల్‌గాంధీ ఎవరిని కలుస్తున్నారో, ఎక్కడికి వెళ్లుతున్నారో, ఏ అంశాలపై చర్చ జరిపారో కాంగ్రెస్ అధికారికంగా వెల్లడించలేదు. యూనివర్సిటీలో ఆయన పాల్గొన్న కార్యక్రమానికి సంబంధించిన వీడియో కూడా స్పష్టంగా రికార్డ్ కాలేదు. ఈ మౌనం రాజకీయంగా అనుమానాలను కలిగిస్తోంది. కాంగ్రెస్ పార్టీనే ఈ పర్యటన వివరాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత వహించాలి.సాధారణంగా ఇండియాలో టీషర్ట్‌తో కనిపించే రాహుల్‌గాంధీ, కొలంబియాలో మాత్రం సంప్రదాయ భారతీయ దుస్తులు ధరించడంతో చర్చనీయాంశమయ్యారు. ఇది విదేశాల్లో భారతీయ విలువలను ప్రతిబింబించాలనే సంకేతమా లేదా ప్రజలలో కొత్త ఇమేజ్ సృష్టించాలనే ప్రయత్నమా అన్నది అన్వేషణకు గురవుతోంది.రాహుల్ గతంలో కూడా యురోపియన్ యూనియన్, అమెరికా పర్యటనల్లో భారత అంతర్గత అంశాలను ప్రస్తావించారు. కొన్ని సందర్భాల్లో ఆయన వ్యాఖ్యలు విదేశాలలో భారత ప్రభుత్వంపై ప్రతికూల ప్రతిఫలాలను మిగిల్చినట్లు విమర్శకులు పేర్కొన్నారు. ఈసారి కూడా ఆయన కలుసుకుంటున్న వ్యక్తులు, చర్చల అంశాలు ఏవో తెలియకపోవడం రాజకీయ వర్గాల్లో సందేహాలను పెంచుతోంది.భారత్‌లో గట్టి విమర్శల మధ్య విదేశీ పర్యటన చేయడం రాహుల్ రాజకీయ వ్యూహంలో భాగమేమో అన్న ప్రశ్న ముందుకొస్తోంది. బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో భారత అంతర్గత రాజకీయాలను పోల్చడం కొందరికి కలవరాన్ని కలిగిస్తోంది. ప్రస్తుతం ఆయన పర్యటన వ్యక్తిగతమా, లేక రాజకీయంగానా అన్నది స్పష్టత లేదుప్రజలు, మీడియాలోని అనేక వర్గాలు రాహుల్ పర్యటన వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకోవాలనుకుంటున్నాయి. ఆయన కార్యకలాపాలు, కలిసి మాట్లాడిన వ్యక్తుల వివరాలు వెల్లడిస్తే మాత్రమే అనుమానాలు నివారించబడతాయి. నాలుగు దేశాల పర్యటనకు వెళ్లి.. ఒకే దేశంలో ఆరు రోజులు ఉండడం అనుమానాలకు తావిస్తోంది.

# బీహార్ లో కింగ్ మేకర్ గా పీకే...

పాట్నా, అక్టోబరు 6, (న్యూస్ పల్స్) ప్రశాంత్ కిషోర్. పేరుపొందిన రాజకీయ వ్యూహకర్త. మనదేశంలో రాజకీయాలను కూడా కార్పొరేట్ మయం చేసిన వ్యక్తి. పైగా ఎలాంటి రాజకీయాలు చేయాలో.. ఎలాంటి రాజకీయాలు చేస్తే ఓట్లు పడతాయో.. ఒక స్ట్రాటజీ మాదిరిగా అతను చెప్పేవాడు. మనదేశంలో ఉన్న మెజారిటీ రాజకీయ పార్టీలకు అతడు పని చేశాడు. అయితే ఎక్కువసార్లు అతడి ప్రణాళికలు విజయవంతమై.. అతడు పని చేసిన రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. ఏపీలో వైసిపి, టిడిపి, కేంద్రంలో బిజెపి, ఒకానొక సందర్భంలో భారత రాష్ట్ర సమితి, టిఎంసి.. ఇలా అనేక రాజకీయ పార్టీలు అతడి ప్రణాళికలను అమలు చేసి అధికారంలోకి వచ్చాయి. ఎవరికో సేవలు చేసి.. అధికారంలోకి తీసుకొచ్చే బదులు.. తనే ఒక రాజకీయ పార్టీని పెట్టాలని ప్రశాంత్ కిషోర్ అనుకున్నాడు. అనుకున్నది తడవుగా జన్ సూరజ్ పేరుతో పార్టీ ని ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం ఆ పార్టీ బీహార్ రాష్ట్రంలో పోటీ చేస్తోంది.ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో ప్రశాంత్ కిషోర్ పార్టీ బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ముఖ్య పాత్ర పోషించే అవకాశం కనిపిస్తోందని తెలిపింది.. అందువల్లే ప్రశాంత్ కిషోర్ వ్యూహాత్మకంగా ప్రచారం చేస్తున్నారు. అధికార పార్టీని.. ప్రతిపక్ష పార్టీని తనదైన వ్యూహాలతో ఇబ్బంది పెడుతున్నారు. గతంలో ఈ పార్టీలతో పనిచేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనదైన చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారు.. ఏమాత్రం అవకాశం దొరికినా చాలు రెచ్చిపోతున్నారు. తను ఇప్పటికిప్పుడు అధికారంలోకి రాకపోయినా పర్వాలేదు గానీ.. బీహార్ రాష్ట్ర అభివృద్ధిని మాత్రం విస్మరించేది లేదని ప్రశాంత్ కిషోర్ చెప్తున్నారు..రాజకీయ వ్యూహ కర్తగా పేరుపొందిన ప్రశాంత్ కిషోర్ పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా తాను ఎదుర్కొన్న రాజకీయపరమైన విషయాలను మొహమాటం లేకుండా చెబుతున్నారు. 2021 నుంచి ఇప్పటివరకు కన్సల్టెన్సీ సేవల ద్వారా తాను 241 కోట్లు సంపాదించాలని ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. వీటిలో 30.95 కోట్లు జీఎస్టీ రూపంలో.. 20 కోట్లు ఐటి రూపంలో చెల్లించినట్టు పేర్కొన్నారు. 98.75 కోట్లను పార్టీకి డొనేషన్ రూపంలో ఇచ్చినట్టు వెల్లడించారు. తన నైపుణ్యాన్ని అనుభవాన్ని ఉపయోగించి రెండు గంటలకు 11 కోట్లు తీసుకున్నట్టు ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు.. " రాజకీయాలు , వ్యాపారం వేరువేరు కాదు. ఒక వ్యాపారి ముందస్తు లాభాలను గురించి పెట్టుబడి పెడుతుంటాడు. జనాల అవసరాలకు తగ్గట్టుగా నడుచుకుంటాడు. రాజకీయ పార్టీలు కూడా అంతే. జనాల అవసరాల ఆధారంగా హామీలు ఇస్తుంటాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయడంలో షరతులు విధిస్తుంటాయి. ఎన్నికల్లో చేసిన ఖర్చుకు మించి సంపాదిస్తుంటాయి. అయితే ఇందులో వ్యూహాత్మకతను పాటించే రాజకీయ పార్టీకి మాత్రమే అధికారం దక్కుతుందని" ప్రశాంత్ కిషోర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

# పీకల్లోతు కష్టాల్లో అగ్రరాజ్యం వేలాది మందికి జీతాల్లేవు

న్యూయార్క్, అక్టోబరు 6, అమెరికా అంటే అవకాశాల స్వర్గం.. డాలర్ రాజ్యం.. సంపన్న దేశం.. ఇలాంటి ఉప మానాలనే మీడియా ఉపయోగిస్తుంది. అమెరికా గురించి సినిమాలలో కూడా గొప్పగా చెబుతుంటారు. ఇక ప్రపంచ దేశాలు కూడా అమెరికా అంటే భయపడుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా మారకం అనేది డాలర్ తో కొనసాగిస్తారు కాబట్టి.. సహజంగానే డాలర్ కు విపరీతమైన గిరాకీ ఉంటుంది. అయితే అంతటి అమెరికా ఇప్పుడు ముప్పు ముంగిట ఉందా? త్వరలో ఆర్థికంగా పతనం కాబోతోందా? ఇప్పుడు ఈ ప్రశ్నలే మీడియాలో వినిపిస్తున్నాయి.ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తూ అమెరికా బెంబేలెత్తిస్తోంది. అంతేకాదు మరిన్ని టారిఫ్ లు విధిస్తామని ప్రపంచ దేశాలను హెచ్చరిస్తోంది. భారత్ నుంచి మొదలు పెడితే చైనా వరకు అన్ని దేశాలు కూడా అమెరికా టారిఫ్ ల వల్ల ఇబ్బంది పడుతున్నవే. అమెరికా వల్ల ప్రపంచ దేశాలు నరకం చూస్తున్నాయి. టారిఫ్ ల వల్ల ఆర్థికంగా నష్టపోతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికీ అమెరికా ఏమాత్రం తగ్గడం లేదు. వెనకడుగు వేసే అవకాశం కనిపించడం లేదు. పైగా ట్రంప్ వల్ల భారత ఐటీ పరిశ్రమ తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఇటీవల కాలంలోనే హెచ్ వన్ బి వీసాల విషయంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ ఐటి పరిశ్రమలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. అయితే దీనిపై ట్రంప్ ఇంతవరకు వెనకడుగు వేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని వార్తలు వినిపిస్తున్నాయి.ప్రపంచ దేశాలకు చుక్కలు చూపిస్తున్న అమెరికాలో అంతర్గతంగా మాత్రం పరిణామాలు ఏ మాత్రం బాగోలేదు.. అమెరికాలో బడ్జెట్ కు ఆమోదం లభించలేదు. దీంతో పూర్తిగా షట్ డౌన్ అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. డెమొక్రటిక్, రిపబ్లికన్ లు వేరువేరుగా ప్రతిపాదనలు చేయడంతో అక్కడ పరిస్థితి దారుణంగా మారింది. వ్యయ ప్రామాణిక బిల్లు ఆమోదం పొందకపోవడంతో ఫెడరల్ ప్రభుత్వానికి నిధుల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. అనేక విభాగాలు, కార్యాలయాలు తమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేశాయి. ఏకంగా ఎఫ్ఏ విభాగంలో 11 వేల మంది ఉద్యోగుల వేతనాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం అక్కడ అత్యవసర విమాన నియంత్రణ కార్యకలాపాలు మాత్రమే సాగుతున్నాయని తెలుస్తోంది. దాదాపు 41 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు పూర్తిగా నిలిచిపోయాయి.అమెరికాలో ఏర్పడిన ఈ పరిస్థితి వల్ల హెల్త్, హ్యూమన్ సర్వీసెస్ ఏజెన్సీలు పనికి దూరమయ్యాయి.

ప్రజారోగ్యం, విమాన రవాణా.. ఇతర అత్యవసర సేవలు మాత్రమే అంతంతమాత్రంగానే కొనసాగుతున్నాయి. రక్షణ, పోలీసు, ఎమర్జెన్సీ హెల్త్ సర్వీస్ వంటి విభాగాలు మాత్రమే సేవలు అందిస్తున్నాయి. గడచిన ఏడు సంవత్సరాల కాలంలో అమెరికా ఇలా స్తంభించిపోవడం ఇది మొదటిసారి కావడం విశేషం. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల వల్లే ఇదంతా జరుగుతోందని అమెరికా మీడియాలో వార్తలు వస్తున్నాయి. బడ్జెట్ ఆమోదం విషయంలో ఏర్పడిన ఈ సందిగ్ధత అమెరికా పరువును మొత్తం పోగొట్టిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇటువంటి పరిణామాలు అగ్రరాజ్యానికి ఏమాత్రం మంచివి కావని వాపోతున్నారు.

# రెండు లక్షల్లో త్రీడి ఇళ్లు...

న్యూఢిల్లీ, అక్టోబరు 6,(న్యూస్ పల్స్)నేటి కాలంలో ఇల్లు కట్టుకోవడం అంటే గగనమే అని కొందరు భావిస్తుంటారు. ఎందుకంటే ఇల్లు నిర్మాణం కోసం ఉపయోగించే సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి. అంతేకాకుండా భవన నిర్మాణ కార్మికుల వేతనాలు సైతం భారీగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న ఇల్లు నిర్మించాలని అనుకున్నా కనీసం రూ. 10 లక్షలు కావాల్సిందే. అదికూడా అనుకున్న సమయానికి పూర్తవుతుందో..? లేదో..? అన్న ఆందోళన ఉంది. అయితే ఇప్పుడు ఆ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కేవలం రూ. 2 లక్షలకే 3ఆ ఇల్లు పూర్తి అవుతుంది. అది కూడా 45 రోజుల్లో గృహప్రవేశం కూడా చేసే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ త్రీడీ ఇళ్ల ప్రత్యేకత ఏంటి? దీనిని ఎలా నిర్మించుకోవాలిప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం గురించి ఇల్లు నిర్మాణదారులకు తెలిసిన విషయమే. ఎందుకంటే కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి ఈ పథకం కింద కొంతవరకు ఆర్థిక సహాయం పొందవచ్చు. అయితే ప్రస్తుతం ఈ పథకం కింద పూర్తిగా ఇల్లును నిర్మిస్తున్నారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో 3ట ఇలా నిర్మాణాలు చేపట్టారు.

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రూర్కీ లో లో ఇప్పటివరకు 130 ఇళ్ళను నిర్మించినట్లు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఇటీవల మీడియా సంస్థలకు తెలిపాడు.తక్కువ ధరలో ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో త్రీడీ ఇళ్లను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ' పెహల్ 'అనే ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టు కింద 250 ఇళ్ల డిజైన్ తయారు చేశారు. వీటిలో 3ట ప్రింటింగ్ టెక్నాలజీ ఇళ్లు బాగా ఆకర్షిస్తున్నాయి. ఈ ఇల్లు నిర్మాణంతో తక్కువ మొత్తం అవసరం ఉండడంతో పాటు మిగతా ఇళ్లతో పోలిస్తే ఇవి చాలా చల్లగా ఉండే అవకాశం ఉంది.3ట ప్రింటింగ్ టెక్నాలజీ ఇంటి నిర్మాణంలో ఎలాంటి కంకర వాడరు. కానీ స్లాబ్ కు మాత్రం ఇనుము వాడతారు. గోడలు పూర్తిగా ప్లేయాష్ ఇటుకలతో నిర్మిస్తారు. వీటి మధ్యన కాస్త సిమెంటును వాడతారు. మిగతా గోడలతో పోలిస్తే ఈ ఇటుకలకు తక్కువ సిమెంట్ అవసరం పడుతుంది. అయితే ఒక అంతస్తు నిర్మించుకునే వారు స్లాబ్ ను ఒకప్పటి పెంకుటిల్లులా నిర్మించుకోవచ్చు. అలాగే దీనిపై మరో రెండు అంతస్తులు వేసి కూడా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చు. అయితే వీటిని నిర్మాణానికి పిల్లర్లు అవసరం లేదు. అవి లేకుండా కూడా ఇంటి నిర్మాణం గట్టిగానే ఉంటుంది. ఇక వేసవికాలంలో మిగతా ఇళ్లతో పోలిస్తే ఈ ఇల్లు చాలా చల్లగా ఉంటుంది. బయట ఉండే ఉష్ణోగ్రత కంటే 10 సెంటీ గ్రేడ్లు ఇందులో తక్కువగా నమోదు అవుతుంది. మొత్తంగా ఈ ఇంటి నిర్మాణానికి రూ. 2 లక్షలు ఖర్చు అవుతుంది.. అంతేకాకుండా 45 రోజుల్లో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేస్తారు.

## ఫ్లైఓవర్ పై యూ టర్న్...

హైదరాబాద్, అక్టోబరు 6 'తెలుగు తల్లి ఫ్లైఓవర్' పేరును 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్'గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 30 రాత్రి సచివాలయం సమీపంలోని ఈ ఫ్లైఓవర్ వద్ద కొత్త బోర్డును ఏర్పాటు చేసింది ప్రభుత్వం. అయితే మంగళవారం సాయంత్రానికే ఆ బోర్డును బ్లూ కలర్ గుడ్డతో, తెల్లటి పేపర్‌తో కప్పేసింది. ఈ విషయం తెలంగాణలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వం వివాదాలకు భయపడి వెనక్కి తగ్గిందా? లేక అధికారికంగా ప్రారంభించడానికి అలా చేశారా అన్నది తెలియాల్సి ఉంది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్, సచివాలయం, హైటెక్ సిటీలను కలిపే కీలక మార్గంగా 'తెలుగు తల్లి ఫ్లైఓవర్' ప్రసిద్ధి. చంద్రబాబు హయాంలో నిర్మితమైన ఈ ఫ్లైఓవర్, తెలుగు సాహిత్యం, సంస్కృతి ప్రతీకగా సమీపంలో తెలుగుతల్లి విగ్రహం ఉండటంతో 'తెలుగు తల్లి' పేరుతో గుర్తింపు పొందింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఈ పేరు కొనసాగింది.

# 80బ రీ యూనియన్.. ఆ ఇద్దరు మిస్

చెన్నై, అక్టోబరు 6, (న్యూస్ పల్స్) ప్రతీ ఏడాది 80బ కాలానికి చెందిన హీరోలందరూ ఒక చోట రీ యూనియన్ అవ్వడం మనమంతా చూస్తూనే ఉన్నాం. ఈ రీ యూనియన్ లో మెగాస్టార్ చిరంజీవి,విక్టరీ వెంకటేష్, సురేష్, నరేష్, శరత్ కుమార్, భాను చందర్, తమిళ నటుడు ప్రభు, రాధ, మీనా, రమ్య కృష్ణ, మలయాళం నటుడు జయ రామ్, హిందీ నటుడు జాకీ ష్రాఫ్, కుష్బూ తదితరులు ఈ రీ యూనియన్ ప్రోగ్రాం లో రెగ్యులర్ గా పాల్గొంటూ ఉంటారు. అలా ఈ ఏడాది కూడా వీళ్ళు రీ యూనియన్ అయ్యారు. అందుకే సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి. కాసేపటి క్రితమే దీని గురించి మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ ద్వారా స్పందించాడు. ఆయన మాట్లాడుతూ 'నా ప్రియమైన మిత్రులతో కలిసి ప్రతీ ఏడాది నేను జరుపుకునే రీ యూనియన్ ప్రోగ్రాం నాకు ఎన్నో తీపి జ్ఞాపకాలను అందిస్తూ ఉంటుంది. ఎన్నిసార్లు మేము రీ యూనియన్ అయినా అది కొత్తగానే ఉంటుంది' అంటూ చెప్పుకొచ్చాడు.పైన చెప్పిన పేర్లలో మలయాళం నటుడు మోహన్ లాల్ పేరు మిస్ అయ్యింది. ప్రతీ ఏడాది ఆయన కూడా పాల్గొనేవాడు కానీ, ఈసారి ఎందుకో మిస్ అయ్యాడు. అదే విధంగా సీనియర్ హీరో సుమన్ కూడా ఈ ఏడాది మిస్ అయ్యాడు. అంతా బాగానే ఉంది కానీ, అక్కినేని నాగార్జున, నందమూరి బాలకృష్ణ వంటి వారు కూడా 80బ కాలానికి చెందిన వాళ్ళే కదా, వీళ్లెందుకు ఈ రీ యూనియన్ ప్రోగ్రాం లో భాగం అవ్వరు అనే సందేహం అందరిలోనూ ఎప్పటి నుండో ఉంది. చిరంజీవి, బాలకృష్ణ లకు ఒకరంటే ఒకరు పడట్లేదు, అందులో ఎలాంటి సందేహం లేదు. రీసెంట్ గా అసెంబ్లీ సాక్షిగా నందమూరి బాలకృష్ణ చిరంజీవి పై చేసిన వ్యంగ్యాస్త్రాలు అందుకు ఒక ఉదాహరణ. చిరంజీవి కూడా చాలా ఘాటుగా రెస్పాన్స్ ఇచ్చాడు.ఒకప్పుడు బాలయ్య 80బ రీ యూనియన్ ప్రోగ్రాం కి చిరంజీవి నన్ను పిలవలేదు అంటూ అసహనం కూడా వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. బాలయ్య కి, చిరంజీవి కి మధ్య పడట్లేదు కాబట్టి, ఈ ప్రోగ్రాం కి బాలయ్య రావట్లేదు అనుకుందాం, మరి అక్కినేని నాగార్జున చిరంజీవి కి సొంత సోదరుడితో సమానం కదా, ఆయనేందుకు ఈ కార్యక్రమం లో పాల్గొనడం లేదు?. ఎన్నో ఏళ్ళ నుండి ఈ రీ యూనియన్ కార్యక్రమం జరుగుతూ ఉంది, కానీ ఒక్కసారి కూడా నాగార్జున ఈ ప్రోగ్రాం లో పాల్గొనలేదు. దీని వెనుక ఉన్న కారణం ఏమిటి అనేది ప్రస్తుతానికి మిస్టరీ నే. వెంకటేష్ మరియు నాగార్జున మధ్య కోల్డ్ వార్ నడుస్తూ ఉంటుందని, అందుకే నాగార్జున ఈ ప్రోగ్రాం కి దూరంగా ఉంటాడని కొంతమంది అంటుంటారు, ఇందులో ఎంత మాత్రం నిజం ఉందో ఎవరికీ తెలియదు.

# సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు

హైదరాబాద్, అక్టోబరు 6 హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఎంత చెప్పినా తక్కువే. మెట్రో రన్ అవుతున్నా, ఎక్కడిక్కక్కడ ఫ్లైఓవర్లు ఉన్నప్పటికీ ట్రాఫిక్ చిక్కులు నగరవాసులకు తప్పడం లేదు. ముఖ్యంగా నార్త్ సిటీ వైపు పరిస్థితి మరింత హారిబుల్‌గా ఉంటుంది. అందుకే దీనికి పరిష్కారంగా అధికారులు చర్యలు చేపట్టారు. ప్యారడైజ్ కూడలి నుంచి సమీర్‌పేట వరకు ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణానికి రెండు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హైదరాబాద్ రోజురోజుకు చాలా వేగంగా విస్తరిస్తోంది. ఈ విస్తరణ కారణంగా శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. అందుకే దీని నుంచి ఉపశమనం కోసం మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించారు. కానీ అది ముందుకు కదలడం లేదు. అందుకే ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నార్త్‌సిటీపై ఎక్కువ ఫోకస్ చేశారు. ప్యారడైజ్ సర్కిలల్ నుంచి మేడ్చల్, సమీర్‌పేట వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఊహించని స్థాయిలో పెరిగింది. ఈ మార్గం కేలం నిత్యం ప్రయాణించే లోకల్ వాహనాలే కాకుండా, ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చే భారీ వాణిజ్య వాహనాలకు కూడా ప్రధాన రహదారి. దీంతో సాధారణ ప్రయాణ సమయం అంచనాలకు మించి పెరుగుతోంది. ఈ మార్గంలో ఉదయం, సాయంత్ర వేళల్లో ట్రావెల్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ట్రాఫిక్ జామ్‌లు, వర్షాలు పడితే సమస్యలు మరింత రెట్టింపు అవుతున్నాయి. వీటికి పరిష్కార మార్గంగానే ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కారిడార్ ద్వారా నగరంలోలని అంతర్గత ట్రాఫిక్‌ను, ప్రధాన మార్గ ట్రాఫిక్‌ను వేరు చేయవచ్చు. దీని వల్ల నిరంతరాయంగా, వేగవంతైన ప్రయాణాన్ని సాధించవచ్చు. రవాణా సామర్థ్యాన్ని పెంచడం, తద్వార ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేయడానికే ప్యారడైజ్ నుంచి సమీర్‌పేట వరకు ఈ కారిడర్‌ను ప్రతిపాదించారు. సాధారణంగా ఒక పెద్ద నిర్మాణ ప్రాజెక్టును చేపట్టే ముందు, సంబంధిత ఇంజినీరింగ్ విభాగం లేదా కన్సల్టెన్సీ సంస్థలు ప్రాజెక్టు డిజైన్, నిర్మాణ వ్యయం, సాంకేతిక అంశాలు, పర్యావరణ ప్రభావం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని రెండు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నిర్మాణ వ్యయం, నిర్మాణ సమయం, ఇంజినీరింగ్, ఆర్థికపరమైన వివరాలతో వీటిని రెడీ చేశారు. ప్రభుత్వ అనుమతి కోసం పంపించనున్నారు. ప్యారడైజ్ నుంచి సమీర్‌పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం సవాళ్లతో కూడిన టాస్క్‌గా అధికారులు భావిస్తున్నారు. భూసేకరణ, ట్రాఫిక్ మళ్లింపు, మౌలిక వసతుల కల్పన అన్నింటిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయినా సరే ఇది పూర్తి అయితే గంటల ప్రయాణం నిమిషాల్లోకి మారుతుంది. అంతే కాకుండా మేడ్చల్, సమీర్‌పేట్‌తోపాటు ఆ దారి చుట్టూ ఉన్న ప్రాంతాల అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. మెరుగైన కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇంధనం ఆదా అవుతుంది. కాలుష్యం తగ్గుతుంది. ఇది పూర్తి అయితే కచ్చితంగా హైదరాబాద్‌కు మరో మణిహారం తొడైనట్టుగా అధికారులు చెబుతున్నారు.

# అర్ధం కానీ కవిత వ్యూహం



హైదరాబాద్, అక్టోబరు 6 భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేయడంతో కవిత పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమించారు. జిల్లాల వారీగా క్యాడర్ ను రెడీ చేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు.జాగృతిలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తున్నారు. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానంటున్నారు. ఇక బీసీల ఎలాగూ ఉద్యమం చేస్తున్నారు. అదే విషయాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాను కూడా కాస్త బలంగానే నిర్వహిస్తున్నారు.ఇదంతా చేస్తున్న కవిత జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించడం మాత్రం మర్చిపోయారు. ముందుగా పార్టీ నిర్మాణాన్ని ప్రారంభించి ఆ తర్వాత పార్టీ ప్రకటన చేయాలని ప్లాన్ చేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆమె సొంత పార్టీ పెట్టుకోవడం, రాజకీయాల్లో కొనసాగడం ఖాయమని అందరికీ స్పష్టత ఉంది. అలాంటప్పుడు మంచి రోజు చూసుకుని పార్టీని ప్రకటించకుండా? కాలమే నిర్ణయిస్తుందని చెప్పడం.. పార్టీని నిర్మించుకోవడం ఎందుకన్న ప్రశ్న వస్తోంది. కానీ కవిత తన రాజకీయం తాను చేస్తున్నారు.త్వరలో కల్వకుంట్ల కవిత రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేపట్టనున్నారు. ఈ పర్యటనల్లో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రజలతో పాటు ఈ రంగాల ప్రముఖుల సలహాలు, సూచనల ఆధారంగా మూడో విడత కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని కవిత తెలిపారు. కొత్త బాధ్యతలు అప్పగించిన వారు సంస్థ ఆశయాలకు అంకితమై పనిచేయాలని సూచించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని తెలిపారు.కవిత తన రాజకీయ వ్యూహంలో భాగంగా త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటనలో ఆమె కేవలం సంస్థాగత సమావేశాలకే పరిమితం కాకుండా, వివిధ జిల్లాల్లోని మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించనున్నారు. ప్రజల నుంచి వచ్చిన సలహాల ఆధారంగానే కమిటీ మూడో దశ నియామకాలు ఉంటాయని ఆమె చెప్పారు. దీన్నిబట్టి కవిత, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన రాజకీయ కార్యకలాపాలను రూపొందించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఆమె పోషించిన పాత్ర, తెలంగాణ జాగృతి ద్వారా సంపాదించుకున్న గుర్తింపును తిరిగి ప్రజల మధ్యకు తీసుకెళ్లి తన రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేయాలనుకుంటున్నారు.బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కావడం, ఇప్పుడు జాగృతి పునరుత్తేజం చేయడం.. ఇవన్నీ కవిత భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై తీవ్రమైన చర్చకు దారితీస్తున్నాయి. ఆమె కేవలం జాగృతి వేదికగా సామాజిక ఉద్యమకారిణిగా మాత్రమే కొనసాగుతారా? లేకుంటే ఈ వేదికను ఉపయోగించుకుని కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతానికి ఆమె ప్రకటనలు పూర్తిగా సామాజిక న్యాయం, తెలంగాణ అస్తిత్వం, ప్రజల సలహాల సేకరణ చుట్టూ తిరుగుతున్నాయి. అయితే, బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతున్న ఈ తరుణంలో, ఆమె ఎంచుకున్న ఈ మార్గం తెలంగాణ రాజకీయాలపై ప్రభావం చూపవచ్చు.

## అంబులెన్స్ కు దారేది

హైదరాబాద్ టూ విజయవాడ నేషనల్ హైవేపై వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆదివారం నిన్న మధ్యాహ్నం నుంచి హైవేపై రికార్డు స్థాయిలో వాహనాల రద్దీ పెరిగింది. పంతంగి,కొర్లపహాడ్ టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడ్డాయి. పంతంగి టోల్ గేట్ వద్ద ట్రాఫిక్ లో రెండు అంబులెన్స్ లు ఇరుక్కున్నాయి. అరగంట సేపటి దాకా టోల్ ప్లాజా సిబ్బంది చూపించలేదు. అంబులెన్స్ లు,వీఐపీ ల వాహనాలకు ఉపయోగించే ఫ్రీ కౌంటర్ క్లోజ్ చేసారు. ప్లాజా సిబ్బంది నిర్లక్ష్యం తో ట్రాఫిక్ చిక్కుల్లో అంబులెన్స్ లు పడ్డాయి.

# కాంగ్రెస్ ఇమేజ్ డ్యామేజ్... తలనొప్పిగా మారిన రేవంత్ కామెంట్స్

హైదరాబాద్, అక్టోబరు 6 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన బీహారీ వ్యాఖ్యలు పెను దుమారం సృష్టిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీహార్ రాజకీయ నేతలు, ముఖ్యంగా బీజేపీ, ఇతర ప్రాంతీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డికి సొంత పార్టీ కాంగ్రెస్ నుంచే విమర్శల సెగ తగలడం గమనార్హం. కాంగ్రెస్ యువ నేత కన్హయ్య కుమార్ రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన్ను మూర్ఖుడు అని అభివర్ణించడం ఈ వివాదాన్ని మరింత రాజుకునేలా చేసింది.తెలంగాణలో స్థానిక ఉద్యోగాల గురించి ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి, బీహారీలను ప్రస్తావించారు. "మీరు ఇక్కడ ఈ ఉద్యోగాలు చేస్తే, బీహార్ నుండి వచ్చే వారు ఇక్కడికి రారు" అనే అర్థం వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలను బీహారీలను అవమానించేవిగా ఉన్నాయని, వలస కార్మికులను కించపరిచేలా రేవంత్ రెడ్డి మాట్లాడారని బీహార్ నేతలు, ప్రజలు భావించారు. మొదట రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్ ఈ వ్యాఖ్యలను ఖండించారు. రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని పీకే ఘాటుగా విమర్శించారు. బీహార్ ప్రజలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి శ్రమను అవమానించడం తగదని అన్నారు.పీకే విమర్శల తర్వాత ఈ అంశంపై మౌనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించింది. ఆ పార్టీ యువ నేత, ఫైర్ బ్రాండ్ గా పేరొందిన కన్హయ్య కుమార్, రేవంత్ రెడ్డి కామెంట్స్ ను తప్పుబట్టారు. ఏ మాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని మూర్ఖుడు అని సంబోధించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలివి లేదని, ఎవరేంటో తెలియకుండా మాట్లాడతారా అని ప్రశ్నించారు. సొంత పార్టీ నేత అయినా సరే, మూర్ఖుడిని మూర్ఖుడనే అంటానని కన్హయ్య కుమార్ కుండబద్దలు కొట్టారు. ఆయన వ్యాఖ్యలు పూర్తిగా తెలివి తక్కువని అని ఆయన స్పష్టం చేశారు. బీహార్ ప్రజల కష్టాన్ని, శక్తిని అవమానించే అధికారం ఎవరికీ లేదని, తాను బీహారీగా ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ముఖ్యమంత్రిపై ఇంతటి తీవ్ర వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.కన్హయ్య కుమార్ విమర్శల వెనుక బలమైన రాజకీయ కోణం దాగి ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యాఖ్యలన్నీ యాదృచ్ఛికంగా జరగలేదని, త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ అధిష్టానం రూపొందించిన గేమ్ ప్లాన్ ఇందులో దాగి ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బీహార్లోని కోట్ల మంది ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతను తీసుకొచ్చాయి. ఇవి ఇండియా కూటమికి నష్టం కలిగించేలా ఉన్నాయి. ఇప్పుడు సొంత పార్టీ నేతలే ఆ వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించడం ద్వారా, కాంగ్రెస్ పార్టీ బీహారీలకు అండగా ఉందనే సందేశం ఇస్తోంది. బీహార్ రాజకీయాల్లో, ముఖ్యంగా యువతలో కన్హయ్య కుమార్ కు మంచి పట్టు ఉంది. రేవంత్ మాటలను ఖండించడం ద్వారా బీహారీల ఆత్మగౌరవాన్ని కాపాడే నేతగా కన్హయ్య కుమార్ నిలుస్తారు.

ఇది పార్టీకి మేలు చేస్తుంది.మొత్తం మీద, రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారాయి. సొంత రాష్ట్రంలో స్థానికుల మనోభావాలను సంతృప్తిపరచడానికి చేసిన ప్రయత్నం, దేశంలోని అతి ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటైన బీహార్లో పార్టీకి నష్టం కలిగించే పరిస్థితిని సృష్టించింది. ఈ నేపథ్యంలో, కన్హయ్య కుమార్ లాంటి నేత బహిరంగంగా విమర్శించడం రేవంత్ రెడ్డిపై మరింత ఒత్తిడి పెంచనుంది. మరి ఈ వివాదంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెబుతారా, లేక ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఎలా చక్కదిద్దుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# రేసులో వెనుకబడ్డ కాంగీ

హైదరాబాద్, అక్టోబరు 6 తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఖాళీ అయిన ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే దీనికి కూడా ఉప ఎన్నిక జరగనుందన్న సంకేతాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ ఉప ఎన్నిక అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో, గెలుపు కోసం రెండు పార్టీలు సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమవుతున్నాయి.గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ స్థానాన్ని కైవసం చేసుకున్న బీఆర్ఎస్, ఈ ఉప ఎన్నికలోనూ తమ జెండా ఎగురవేయాలని పట్టుదలగా ఉంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో ప్రత్యర్థుల కన్నా ఒక అడుగు ముందుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవడం ద్వారా, రాష్ట్రంలో తమకు ప్రజాబలం తగ్గలేదని నిరూపించుకోవాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, పాలన విఫలమైందని బీఆర్ఎస్ నేతలు బలంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికలో గెలుపు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు, భవిష్యత్ రాజకీయాలకు ఒక సంకేతంగా పనిచేస్తుందని ఆ పార్టీ నాయకత్వం విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేసింది.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఈ ఉప ఎన్నిక ఒక అగ్నిపరీక్షగా మారింది. బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలంటే జూబ్లీహిల్స్‌లో గెలుపు తప్పనిసరి అని కాంగ్రెస్ భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీల అమలు వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఓట్లు అభ్యర్థించాలని చూస్తోంది. ఈ ఎన్నికలో గెలిస్తే, ప్రభుత్వ పనితీరుకు ప్రజల ఆమోదం లభించినట్లవుతుందని, ప్రతిపక్షాల నోరు మూయించవచ్చని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ స్థానాన్ని బీఆర్ఎస్ నుంచి కైవసం చేసుకోవడం ద్వారా, రాజధాని నగరంలో పట్టు సాధించాలని కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోంది.గెలుపు అత్యంత కీలకంగా మారిన ఈ తరుణంలో, కాంగ్రెస్ పార్టీ ఇంకా తమ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటమే ఈ జాప్యానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పార్టీలోని సీనియర్ నేతలు, గతంలో పోటీ చేసిన వారు, కొత్తగా పార్టీలో చేరిన బలమైన నాయకులు టికెట్ ఆశిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తమకు సామాజికవర్గాల బలం ఉందని అధిష్టానం వద్ద తమ వాదనలు వినిపిస్తున్నారు. ఎక్కువ మంది ఆశావహులు ఉండటం పార్టీకి బలమే అయినా, అభ్యర్థి ఎంపికలో జాప్యం చేయడం వల్ల ప్రచారంలో వెనుకబడతామనే ఆందోళన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అభ్యర్థి ఎంపిక బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు అప్పగించారు. ఇందుకోసం ఓ కమిటీని ఏర్పాటు చేశారుఅభ్యర్థి ఎంపికలో ఆలస్యం జరిగే కొద్దీ పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టికెట్ దక్కని నేతలు అసంతృప్తికి గురై, పార్టీ అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసే అవకాశం ఉంటుంది. వారిని బుజ్జగించి, అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడం అధిష్టానానికి సవాలుగా మారనుంది. ఈ లోపు ప్రత్యర్థి పార్టీ ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతుంది. వీలైనంత త్వరగా సర్వేలు, అంతర్గత సమీక్షల ఆధారంగా గెలుపు గుర్రాన్ని ఎంపిక చేసి, పూర్తిస్థాయిలో ప్రచార బరిలోకి దిగాలని, లేకపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా మారుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

కమలంలో కనిపించని జోష్

జూబ్లిహిల్స్ ఉపఎన్నిక విషయంలో భారతీయ జనతా పార్టీ అంటీ ముట్టనట్లుగా ఉంది. అభ్యర్థి గురించి ఎలాంటి కసరత్తు చేయలేదు. నేడో రేపో నోటిఫికేషన్ వస్తుందని అనుకుంటున్న సమయంలో హఠాత్తుగా అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు సభ్యులతో ఓ కమిటీ వేశారు. ఆ కమిటీలో ఉన్న ముగ్గురు ఎవరో చాలా మందికి తెలియదు. ఎవరికీ తెలియని నేతలు పార్టీ అభ్యర్థిని సిఫారసు చేయడం ఏమిటో తెలియక చాలా మంది బీజేపీ నేతలే ఆశ్చర్యపోతున్నారు.గత ఎన్నికల్లో లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. ఈ సారి కూడా పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నారు. అదే సమయంలో తాము పోటీ చేస్తామని ఆ పార్టీలో పోటీపడుతున్న వారు కూడా లేరు. సాధారణంగా ఇలాంటి ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి చాలా మంది ముందుకు రావాలి. కానీ ఇక్కడ మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసి ప్రచారం చేసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసినా ప్రకటించుకోలేని పరిస్థితుల్లో ఉంది. హైకమాండ్ ప్రకటించేలా ప్రాసెస్ ప్రారంభించింది.బీజేపీకి జూబ్లిహిల్స్‌లో కొంత బలం ఉంది. విజయానికి ఎప్పుడూ దగ్గరగా రాలేదు కానీ.. స్థిరమైన ఓటు బ్యాంక్ మాత్రం ఎప్పుడూ ఫలితాల్లో కనిపిస్తూనే ఉంటుంది. ఈ సారి కూడా గెలిచే అవకాశం లేదన్న కారణంగా .. పెద్దగా ఆసక్తి చూపించడం లేదని అంటున్నారు. కానీ మూడు పార్టీల మధ్య హోరాహోరీలో ఏమైనా జరగవచ్చని బలమైన అభ్యర్థిని నిలబెడితే.. పోటీలో ఉండవచ్చని బీజేపీ క్యాడర్ అనుకుంటున్నారు.

## మెట్రోకు పోటెత్తిన ప్రయాణికులు

హైదరాబాద్ ఎల్బీనగర్ ఏరియాలో భారీగా ట్రాఫిక్ జాం అయింది. దాంతో ప్రయాణికులు మెట్రో రైల్ ను నమ్ముకున్నారు. ఒక్కసారిగా ప్రయాణికులు పోటెత్తడంతో వారిని మెట్రో సిబ్బంది క్యూ పద్దతిలో పంపించారు. కిలోమీటర్ మేర ప్రయాణికులు లైన్ కట్టిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు, లైన్లో ప్లాట్ఫారం కు చేరడానికి రెండు గంటల సమయం పడుతోంది.

# జగ్గారెడ్డి స్ట్రాంగ్ డెసిషన్ వెనుక...

మెదక్, అక్టోబరు 6 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించి సంచలనానికి తెరతీశారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెస్ దే అధికారం అని ప్రకటిస్తున్న సమయంలో జగ్గారెడ్డి తాత్కాలిక రాజకీయ బ్రేక్ ఎందుకన్నది ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికల్లో అధికారం దక్కదని జగ్గారెడ్డి భావిస్తున్నారా? లేక తాను పోటీ చేస్తే సంగారెడ్డి నుంచి గెలిచే అవకాశం ఉండదని ఆయనకు ఏమైనా నివేదికలు అందాయా? అన్న విషయాలు బయటకు చెప్పకపోయినా తాను పదేళ్ల పాటు పోటీకి దూరంగా ఉంటానని జగ్గారెడ్డి చెప్పడం నియోజకవర్గంలోనే కాకుండా పార్టీలో కూడా హాట్ టాపిక్ గా మారింది. తూర్పు జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ఇప్పటికి మూడు సార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి గెలిచారు. తొలిసారి 2004లో నాటి టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన జగ్గారెడ్డి ఆ ఎన్నికల్లో గెలిచారు. తర్వాత టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారారు. పార్టీ మారినప్పటికీ 2009 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జగ్గారెడ్డి విజయం సాధించారు. అయితే తర్వాత 2014 ఎన్నికల్లో మాత్రం రాష్ట్ర విభజన జరిగిన వెంటనే జరిగిన ఎన్నికల్లో సంగారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2018 ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి విజయం సాధించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో మాత్రం జగ్గారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు ఏ పదవి దక్కలేదు. . అందుకే ఈసారి జగ్గారెడ్డి మనసు మార్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తన సతీమణి నిర్మల బరిలో ఉంటారని చెప్పారు. పదేళ్ల పాటు తాను పోటీకి దూరంగా ఉంటానని ఆయన కార్యకర్తలకే తెలిపారు. ఒకవేళ తాను పోటీ చేసి మరోసారి ఓటమి పాలయితే ఏ పదవి లేకుండా ఉండాల్సి వస్తుందనా? లేక కొత్త వారికి అవకాశం ఇచ్చినట్లవుతుందనా? అన్నది మాత్రం అర్థం కాకుండా ఉంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవచ్చన్న అంచనాకు ఆయన వచ్చారా? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అయితే పదేళ్ల గ్యాప్ తీసుకుని తిరిగి పోటీ చేస్తామనడం ఏరకమైన వ్యూహమన్నది క్యాడర్ కు కూడా అర్థం కాకుండా ఉంది. అయితే తన సతీమణి పోటీలో ఉంటుందని చెప్పడంతో కార్యకర్తలకు ఆయన టచ్ లోనే ఉంటూ పార్టీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మొత్తం మీద జగ్గుభాయ్ నిర్ణయం వెనక మతలబు ఏమిటన్నది ఎవరికి అంతుపట్టని విధంగా ఉంది.

# లోకల్ బాడీ ఎన్నికల్లో టీ'డీ' పీ

ఖమ్మం, అక్టోబరు 6 తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అన్ని పార్టీలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. అభ్యర్థులను బరిలో దించే ప్రయత్నం చేస్తున్నాయి.

ప్రధానంగా అక్కడ అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అన్నట్టు ఉంది పరిస్థితి. అయితే ఆ మూడు పార్టీలకు ఇప్పుడు గెలుపు ముఖ్యం. అలా గెలవాలంటే గ్రౌండ్ లెవెల్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ మద్దతు అవసరం. అసలు తెలుగుదేశం పార్టీ నాయకత్వం అభిప్రాయం ఏంటి? అనేది మాత్రం తెలియడం లేదు. మొన్న ఆ మధ్యన హడావిడి చేసిన టిడిపి నాయకత్వం ఇప్పుడు వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తోంది. దీంతో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందా? లేకుంటే తప్పుకుంటుందా? లేకుంటే ఏ పార్టీకైనా మద్దతు తెలుపుతుందా? అన్నది మాత్రం తెలియడం లేదు. వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తే తప్పకుండా అది కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చినట్టే.తెలంగాణలో తెలుగుదేశం పార్టీని దారుణంగా దెబ్బతీశారు కెసిఆర్. అందుకే అక్కడ టిడిపి శ్రేణులు గులాబీ పార్టీ వైపు వెళ్లే ఛాన్స్ లేదు. అయితే ఏపీలో బిజెపితో కలిసి ఉంది తెలుగుదేశం. ఎన్డీఏ లో కీలక భాగస్వామి. అయితే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని కలుపు కెళ్లే ప్రయత్నం చేయలేదు బిజెపి. 2023 ఎన్నికల్లో సైతం జనసేనతో కలిసి వెళ్ళింది తప్ప టిడిపి తో కలిసి వెళ్లేందుకు ఇష్టపడలేదు. అందుకే బిజెపి పట్ల టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన అసహనం ఉంది.

కాంగ్రెస్ పార్టీకి నేరుగా మద్దతు తెలిపే ఛాన్స్ లేదు. అందుకే ఇప్పుడు టిడిపి ప్రకటన కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి నాయకులు లేరు. కానీ క్యాడర్ మాత్రం ఉంది. ఖమ్మం( లాంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి శ్రేణులు యాక్టివ్ గానే ఉన్నారు. 2023 ఎన్నికల నాటికి చంద్రబాబు జైల్లో ఉన్నారు. అందుకే అక్కడ తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. అయితే అప్పట్లో టిడిపి వ్యూహాత్మక మౌనం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి వరంగా మారింది. కాంగ్రెస్ విషయంలో టిడిపి శ్రేణులకు భిన్న వైఖరి ఉన్న.. రేవంత్ రూపంలో చంద్రబాబును చూసుకుంటారు అక్కడి టిడిపి క్యాడర్. అందుకే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ పరోక్ష సహకారం అందించినట్టే. పోటీ చేయకపోవడంతో టీడీపీ శ్రేణులు కాంగ్రెస్ వైపు టర్న్ అయ్యాయి. అయితే మొన్న ఆ మధ్యన తెలంగాణలో టిడిపి భవన్ కు వచ్చారు నారా లోకేష్.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం అంటూ పిలుపునిచ్చారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా టిడిపి నాయకత్వం నుంచి కదలిక లేదు. అందుకే టిడిపి ప్రకటన కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు ఆశగా ఎదురుచూస్తున్నాయి. మరి టిడిపి హై కమాండ్ ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో చూడాలి.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శోభయాత్ర ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా నవ రాత్రి ఉత్సవాల నిర్వహించి శోభయాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. కోలాటాలు మరియు వివిధ నృత్యాలు నడుమ నిమజ్జనాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున బాగా భజంత్రీలు డిజె సౌండ్ ల మధ్య వేలాది మంది భక్తుల రాకతో కమాన్ పూర్ సందడి నెలకొంది.వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు ఐమాక్సైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. దుర్గామాత శోభాయానం కన్నుల పండుగ జరిగింది. దుర్గామాత వద్ద ముందుగా పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి వాహనంలో కమాన్ పూర్ మండల కేంద్రంలోని వాడవాడలో ఊరేగింపు నిర్వహించారు. హద్దులు ఎదురుగా వచ్చే అమ్మవారికి టెంకాయ సమర్పించారు. అర్ధరాత్రి వరకు కొనసాగింది.ఊరేగింపు అనంతరం మంథని గోదావరి నదికి తీసుకువెళ్లి అమ్మవారిని నిమజ్జనం చేశారు. అలాగే సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను సన్మానించారు.

దుమ్మురేపిన ఉప్పల్ బాలు....

కమాన్ పూర్ మండల కేంద్రంలోని దుర్గ మాత నిమజ్జహానికి ప్రముఖ యూట్యూబర్ ఉప్పల్ బాలు తో పాటు ఆయుష్ హాజరయ్యారు. వారు బోనంకొండ నెత్తిపై పెట్టుకొని డ్యాన్స్ నిర్వహించారు. మహిళలు ఉప్పల్ బాలు తోపాటు ఆయుష్ తో కలిసి నృత్యాలు నిర్వహించారు. వీరిద్దరి నృత్యాలు దుమ్ము రేపాయి. కాగా యువత ఉప్పల్ బాలుతో సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు.

## సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన యస్. యం. విజయ్ కుమార్



సిద్దిపేట్ నూతన పోలీస్ కమిషనర్ యస్. యం. విజయ్ కుమార్,ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి తదనంతరం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సిహెచ్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ ఏసీపి సదానందం, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, పోలీస్ అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది అధికారులు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ గారిని కలసి మొక్కలను అందజేశారు. కమిషనర్ కార్యాలయంలో ఉన్న అన్ని విభాగాలను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. అందరూ కలిసి టీం వర్క్ చేయాలి. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నరసింహులు, రవీందర్, సుమన్ కుమార్, శ్రీనివాస్, మరియు ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకా జయంతి వేడుకలు



పెద్దపల్లి తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అలియాస్ కాకా 96వ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. అలాగే సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకట స్వామి ప్రజల మనిషిగా ఉంటూ కాకా ఎలా అయ్యారో వివరించారు. ప్రతి నాయకుడు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. పేదల మనిషిగా ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచి వున్నాడని కీర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలి – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి :మహనీయుల స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కాకా వెంకట స్వామి జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు వెంకట స్వామి అని కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారన్నారు. ఇలాంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. కాక వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలో ని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపా త్ర పోషించారని అన్నారు. కేం ద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాల లో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగా ణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్.సి. డెవలప్మెంట్ రవీందర్,జిల్లా క్రీడల అధికారి సురేష్ ,ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ సూపరిండెంట్ లు ప్రకాష్, కేవై ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపాకపల్లి గ్రామంలో గండ్ర జ్యోతి పర్యటన

రెగొండ వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఉ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రేపాక, రేపాకపల్లి గ్రామంలో పర్యటించారు. రేగొండ మండలం రేపాక, రేపాకపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించి 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఏద్దేవా చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పారు. కాంగ్రెస్ బాకీ కార్డు ని వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెంప చెల్లుమనేలా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపాలని కోరుతూ గండ్ర జ్యోతి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ మార్కెట్ లో పడిపోయిన టమోటా ధర

కర్నూలు పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో టమోటా ధర అమాంతంగా పడిపోయింది. టమోటాకు గిట్టుబాటు ధర లేదంటూ రైతన్నలు రోడ్డుపై బైఠాయించారు. టమోటా కు మద్దతు ధర ప్రకటించాలంటూ మార్కెట్ వద్ద రైతులు నిరసన వ్యక్తం చెయ్యడంతో ట్రాఫిక్ స్తంభించింది. కిలో టమోటా రూపాయికి కూడా కొనుగోలు చేయడం లేదంటూ రైతులు మండిపడ్డారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదిక

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో టీడీపీ నేతలు ప్రజల సమస్యలను వింటున్నారు. ప్రజల సమస్యలు, అభ్యర్థనలను తెలుసుకోవడానికి పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యక్షంగా హాజరు అయ్యారు. తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు తదితరులు ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరులు తమ సమస్యలను, అభ్యర్థనలను, పలు అభివృద్ధి సూచనలను నాయకులకు సమర్పించారు. నాయకులు ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తీసుకెళ్లే విధంగా చర్యలు లకు ఆదేశించారు.

## మావోయిస్టు పార్టీ క్యాడర్కు మల్లోజుల వేణుగోపాల్ లేఖ

హైదరాబాద్ సాయుధ పోరాట విరమణపై క్యాడర్కు మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ లేఖ రాసారు. పార్టీ అధికార ప్రతినిధి జగన్కు మల్లోజుల వేణు కౌంటర్ ఇచ్చారు. అంతర్గతంగా చర్చించిన తర్వాతే ఆయుధాలు వీడాలి. ఇది పార్టీ ప్రధాన కార్యదర్శి బతికున్నప్పుడే తీసుకున్న నిర్ణయం. పార్టీ చేసిన కొన్ని తప్పులతో తీవ్ర నష్టాన్ని చూశాం. ఉద్యమం ఓటమిపాలు కాకుండా కాపాడలేకపోయాం. వర్తమాన ఫాసిస్టు పరిస్థితుల్లో మన లక్ష్యాన్ని అందుకోలేము. పార్టీ క్యాడర్ను కాపాడుకోవాలి, అనవసర త్యాగాలకు ఫుల్స్టాప్ పెట్టాలి. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని మల్లోజుల పేర్కొన్నారు.

## టమోటా ధరలపై మంత్రి అచ్చెన్నాయుడు భరోసా

విజయవాడ టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు: గరిష్టం రూ.18, కనిష్ఠం రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. 30 నుండి 40 మెట్రిక్ టన్నులు మించి పత్తికొండ మార్కెట్ సరుకు రాదు, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా చేరుకుంది.. రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారని అయన అన్నారు.ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించాము.... ఈ రోజు పత్తికొండ మార్కెట్ లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్ కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తాము.

తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు సరుకు ఎగుమతి వర్షాల వల్ల తగ్గింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయి. ఆదివారం రాప్తాడు మార్కెట్ కి 3000 మెట్రిక్ టన్నులు రాగా అందులో కేజీ టమోటా గరిష్టంగా 18 రూ, కనిష్టంగా 9 రూ జరిగింది. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తుంది, ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

### మహంకాళీ ఆలయంలో తలసాని ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్. తన జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి తనెత్తు తులభారం సమర్పించారు. ఆలయ పురోహితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందచేశారు. అనంతరం గులాబీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసారు. తన జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరుపుకొంటున్నట్లు తెలిపిన ఆయన పేదలకు అన్నదానాలు, వృద్ధాశ్రమాలూ, అనాధ శరణాలయాలలో పండ్ల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు చేయాలని పార్టీ కార్యకర్తలు, అభిమానులకు సూచించారు

# ముంబై లో మంత్రి నారా లోకేష్









**పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టండి**

**ట్రాఫిగురా సీఈవో సచిన్ గుప్తాతో మంత్రి నారా లోకేష్ భేటీ!**

**ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి**

**ఈఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ**

ముంబయి: లాజిస్టిక్స్, చమురు, ఖనిజాలు, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో పేరెన్నికగన్న ట్రాఫిగురా ఇండియా (Trafigura India) సీఈవో సచిన్ గుప్తాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలో భేటీ అయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో %వి%243.2 బిలియన్ డాలర్ల వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన ట్రాఫిగురా... ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ తో %వి%1.4 బిలియన్ డాలర్ల విలువైన ఎల్ఎన్జీ సరఫరా ఒప్పందం చేసుకుంది. విశాఖపట్నం పోర్టు నుంచి బొగ్గు, జింక్, అల్యూమినియం వంటి వస్తువులను ఎగుమతి చేస్తోంది. ట్రాఫిగురా సంస్థ ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తుల రవాణా, మెటల్, మినరల్స్, బల్క్ కమాడిటీస్ రవాణా, గ్యాస్, పవర్, రెన్యువబుల్ ఎనర్జీ, షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ట్రాఫిగురా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో కోల్డ్ స్టోరేజి, ఎగుమతి మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. భారత్ లో ఏపీ ప్రధాన బియ్యం ఉత్పత్తిదారు మాత్రమే కాకుండా, దేశంమొత్తం మీద 70శాతం రొయ్యలు ఏపీలోనే ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో సరుకు నిల్వలకు అధునాతన వేర్ హౌసింగ్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి. పునరుత్పాదక ఇంధన రంగంలో దూసుకుపోతున్న ఏపీలో విద్యుత్ వాణిజ్యంలో భాగస్వామ్యం వహించండి. కాకినాడ లేదా విశాఖపట్నంలో ఎల్ఎన్జీ రీగ్యాసిఫికేషన్ టెర్మినల్‌ను ఏర్పాటుచేసి గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి సహకారం అందించండి. విశాఖపట్నం పోర్టు నుంచి ఈ ఏడాది 82.62 మిలియన్ టన్నుల సరుకు రవాణా నమోదైన నేపథ్యంలో... విశాఖలో కమొడిటీ ట్రేడింగ్ డెస్క్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్లాట్ ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ (ESR Group) ఇండియా ఇన్వెస్ట్మెంట్స్ హెడ్ సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్ లో భేటీ అయ్యారు. ఈఎస్ఆర్ గ్రూప్ ఆసియా-పసిఫిక్ లో %వి%154 బిలియన్ ఆస్తులు, భారత్ లో %వి%1.7 బిలియన్ ఆస్తులతో 2.8 మిలియన్ చదరపు మీటర్ల గ్రాస్ ఫ్లోర్ ఏరియా కలిగి ఉంది. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, డేటా సెంటర్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ, ఇండస్ట్రియల్ పార్కులపై ఈఎస్ఆర్ గ్రూప్ దృష్టిసారిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విజనరీ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఇటీవల ఏపీ ప్రభుత్వం ఆమోదించిన ప్లగ్%ఉ%ప్లే ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ 4.0 పెట్టుబడులకు అనుకూలంగా ఉంది. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి మార్గాల్లో 1,000 ఎకరాలకు పైగా మెగా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తున్నాం. ఏపీఐఐసీతో కలిసి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి. ఆంధ్రప్రదేశ్ లోని పోర్టుల సమీపంలో 3-5 పెద్ద లాజిస్టిక్స్ పార్కులను అభివృద్ధి చేయబోతున్నాం. విశాఖపట్నం పోర్టు, కాకినాడ పోర్టు వద్ద మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు ఏర్పాటు చేయండి. దేశంలో 70శాతం రొయ్యలను ఉత్పత్తి చేస్తున్న ఏపీలో కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టండి. ఆంధ్రప్రదేశ్ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్ లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఈఎస్ఆర్ ప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల కలలకు రెక్కలు తొడుగుదాం

**పావలా వడ్డీకే అందరికీ విదేశీ విద్యా రుణాలు**


**విదేశాల్లో చదవాలనుకునేవారికి ప్రభుత్వ హామీ**

**అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడమే లక్ష్యం**

**సంక్షేమ శాఖలదే 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత**

**సంక్షేమ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**





అమరావతి, అక్టోబర్ 6: రాష్ట్రంలోని విద్యార్థులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో వరం ఇవ్వాలని నిర్ణయించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిమితి లేకుండా, ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని చెప్పారు. అలాగే దేశంలో ఐఐటీ, ఐఐఎం నీట్ వంటి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింప చేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామని అన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**అందరికీ నాణ్యమైన విద్య అందాలి**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేది తన సంకల్పమని, అధికారులు ఇందుకోసం కృషి చేయాలని సీఎం చెప్పారు. హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో హైజీన్ పరిస్థితులు ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. నసనకోట, ఆత్మకూరు బీసీ బాలికల పాఠశాలలను రూ.2.65 కోట్లతో జూనియర్ కాలేజీగా ఉన్నతీకరించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. అలాగే తల్లికి వందనం పథకం నుంచి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌కు నిధులు ఇస్తామని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లు కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం చెల్లించాల్సి ఉందని వివరించారు.

**అన్నివర్గాలు బలోపేతం కావాలి**

సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యత తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఇమామ్‌లు, పాస్టర్లకు బకాయిలు ఏమైనా ఉంటే వెంటనే విడుదల చేయాలని... అలాగే హజ్ యాత్రకు దరఖాస్తుల గడువును పెంచేందుకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీ ఆడిట్ జరిగింది... అయితే ప్రస్తుతం వాటి ఆస్తుల స్థితిగతులు తెసుకునేందుకు మదింపు జరగాలన్నారు. ఆదరణ-3 కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఆయా కుల వృత్తులకు ఉపయోగకరంగా ఉండాలని సీఎం అన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సీఎం అన్నారు. మత్స్యకార వర్గాలు సీవీడ్ లాంటి నూతన ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలన్నారు. వెనుకబడిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణతోనే ఆయా వర్గాలు ఎక్కువ ఆదాయాన్ని పొందగలవని చెప్పారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా... అందరికీ సంక్షేమ ఫలాలు దక్కేలా... అధికార యంత్రాంగం చూడాలని, సంతృప్తి పెరగాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయ పరమైన ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పులివెందులలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బీసీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 64 కులాల కార్పోరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు అన్ని వర్క్ షాపు నిర్వహించాలని సూచించారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో ఈ ఏడాది ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వారిలో కొందరు విద్యార్థులు సమీక్షా సమావేశానికి ముందు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సీఎం చంద్రబాబు..ఉన్నత విద్యలో మరింత రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



## అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి: అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

# కుకునూరుపల్లిలో కలెక్టర్ పర్యటన



సిద్దిపేట కుకునూరు పల్లి మండల కేంద్రంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ల్యాబ్ లో పరీక్షల వివరాలను ఆరా తీశారు స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు. రాపిడ్ టెస్టులు తప్పనిసరి చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రెగ్నెన్సీ మహిళలకు ఎచ్ ఐ వీ, సిఫిలిస్ పరీక్షలు చెయ్యాలి. రోజు వారి టెస్టుల వివరాలు మరియు స్టాక్ వివరాలు రిజిస్టర్ లో పొందుపర్చాలి. మెడికల్ స్టోర్ లో మందులు పరీక్షిస్తూ కాలం చెల్లిన మందులు వాడకూడదని టెస్టులకు సంబంధించి అన్ని పరికరాలు పి ఎచ్ సి లో ఉంచుకోవాలని, ఆసుపత్రికి కి వచ్చే రోగులకు ఓపికగా మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. రాజీవ్ రహదారి వెంబడి గల పిఎచ్ సి లో 108 అంబులెన్స్ ఉండాలని డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా హెచ్చరించారు.

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పప్పు ఆలు గడ్డ, క్యారెట్ కలిపి కూర మరియు సాంబారు బాగరా అన్న పెడుతున్నట్లు వంట సిబ్బంది తెలపగా కూర నాణ్యత మెరుగుపరచి రుచికరంగా వండాలని సిబ్బందిని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆకుకూరలు ఎక్కువగా వాడాలని సూచించారు. ప్రాంగణంలోని కిచెన్ గార్డెన్ ను పరిశీలిస్తూ మునగ మొక్కలు పెంచాలని కిచెన్ గార్డెన్ విస్తరించాలని ఆకుకూరలుకు మొదటి ప్రాధాన్యత నిస్తూ విద్యార్థులకు మంచి భోజనం అందించాలని ఎచ్ఎం నీ ఆదేశించారు. పాఠశాలలో గల ఫిజికల్ ఎడ్యుకేషన్ గదిని పరిశీలించారు. వ్యాయామం వల్ల శారీరక శ్రమ పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటారని పిల్లలకు రోజు వ్యాయామం ఒక పిరియడ్ కేటాయించాలని ఇండోర్ మరియు ఔట్ డోర్ గేమ్స్ నేర్పించి ప్రావీణ్యం కలిగిన విద్యార్థులకు పలు టోర్నమెంట్ లో పాల్గొనేలా చర్యలు ప్రోత్సహించాలని ఎచ్ ఎం మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలినీ ఆదేశించారు.

## 45 రోజుల్లో చలాన్ కట్టకపోతే బండి సీజ్ !



హైదరాబాద్ మోటారు వెహికిల్స్ రూల్స్–1989లో కేంద్రం కీలక సవరణలు ప్రతిపాదించింది. నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే రవాణాశాఖ అదనపు కార్యదర్శికి పంపొచ్చని కేంద్రం పేర్కొంది. ఐదుకు మించి చలాన్లుంటే వాహనదారుడి లైసెన్స్ రద్దు చేసే అవకాశం వుంది. 45 రోజుల్లో ప్రస్తుతం 90 రోజులు, చలాన్ కట్టకపోతే వాహనం సీజ్ చేయవచయచారు. చలాన్లు ఆలస్యం చేస్తే ఆ వాహనంపై లావాదేవీలు జరపకుండా నిబంధన విధిస్తారు. రూల్స్ అతిక్రమిస్తే 3 రోజుల్లో నోటీసులు జారీ చేయనున్నారు.

## ఆర్ఆర్ఆర్ బాధితులకు మార్కెట్ ధర చెల్లించాలి

హైదరాబాద్ ఆర్ఆర్ఆర్ బాధితులకు మద్దతుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ హెచ్ఎండిఏ వద్ద నిరసనకు దిగారు.
జాన్ వెస్లీ మాట్లాడుతూ చట్టానికి విరుద్దంగా రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. మార్కెట్ విలువ కంటే.. చాలా తక్కువ పరిహారం ఇచ్చి భూములు తీసుకోవాలని చూస్తున్నారు. ఎక్కడా కూడా గ్రామ సభలు నిర్వహించలేదు. ఏ అలైన్మెంట్ ఫైనల్ చేసారో వెంటనే స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పెద్దల భూములు కాపాడేందుకే మొదటి అలైన్మెంట్ మార్చారు. భూములు కోల్పోయే రైతులకు మార్కెట్ విలువ ప్రకారం ధర కట్టించాలి. ఒక్కో చోట ఎకరా 3 కోట్లు, 4 కోట్లు ధర పలుకుతుంది. కానీ., ప్రభుత్వం మాత్రం లక్షల్లో కట్టిస్తామని చెబుతుంది. ఎన్ని ఆటంకాలు వచ్చినా ఈ ధర్నా చేస్తాం. అవసరమైతే సెక్రటేరియట్ ముట్టడికి కూడా వెనుకాడం. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి. లేదంటే.. గత ప్రభుత్వాల మాదిరి ప్రజల వ్యతిరేకత ఎదుర్కోవాలని అన్నారు.

## ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును విరమించుకోవాలి

### :బిజెపి డిమాండ్

హైదరాబాద్ అక్టోబర్ 6 ;మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, పేద, మధ్యతరగతి వర్గాలపై సిటీ బస్సు చార్జీల పెంచి భారం మోపిందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. .ఒక చేతితో ఇచ్చి, మరో చేతితో లాక్కోవడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ పాలసీ.రాబాద్–సికింద్రాబాద్లో సిటీ బస్సుల కనీస ఛార్జీని ఒక్కసారిగా రూ.10 పెంచడం పేద, మధ్యతరగతి ప్రజలపై నేరుగా భారం మోపుతోంది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్సు ఛార్జీల పెంపును రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

## ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనే కేవీపీస్ లక్ష్యం

### కెవిపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి యేసురత్నం




ఆత్మ కూర్ : అనగారిన వర్గాలను ఐక్యం చేసి ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనే లక్ష్యంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్ ) ఏర్పడిందని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వి యేసురత్నం జిల్లా సహాయ కార్యదర్శులు పాతకోట భాస్కర్ ఎన్ సంపత్ అన్నారు కెవిపిఎస్ వారోత్సవాల సందర్భంగా శనివారం నాడు పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్ వద్ద కెవిపిఎస్ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన నినాదాలతో ఏర్పడిందని ఉమ్మడి రాష్ట్రంలో సర్వే నిర్వహించి వివిధ రూపాలలో ఉన్న అంటరానితనాన్ని దళితుల సామాజిక స్థితిగతులను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం కొరకు నాటి తెలుగుదేశం ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున ఆందోళనలు చేసింది ఆ సందర్భంలో నాకి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దళితుల జన్మభూమి బలహీన వర్గాల జన్మభూమి అంటూ కార్యక్రమాలను నిర్వహించి సమస్యల పరిష్కరిస్తామని చెప్పక తప్పలేదని అన్నారు కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు కొరకు నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేయడం జరిగింది అయినా నేటికీ అంటరానితనం వివిధ రూపాల్లో కొనసాగుతూనే ఉన్నాయని దళితులకు రావాల్సిన నిధులు పాలకులు సక్రమంగా ఖర్చు చేయడం లేదని ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు లేక దళితుల సంక్షేమం కొరవడిందని విమర్శించారు కానున్న కాలంలో గ్రామ గ్రామాన కేవీపీఎస్ ను నిర్మించి దళితులను ఐక్యం చేయాలని ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన జరిగేదాకా కెవిపిఎస్ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు బండారు రాజశేఖర్ సుధాకర్ వెంకటేశ్వర్లు మైల స్వాములు ఉరుకుంద శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# హరీష్ రావు కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్



హైదరాబాద్ మాజీ మంత్రి హరీష్ రావు కు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు మీలాగా మాటలు కాదు చేతల ప్రభుత్వం మాది. విద్యా,వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత నిస్తున్నాం. శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్ళిపోయిన హాస్పిటల్స్ ఈ 21నెలల్లో వేగంగా నిర్మిస్తున్నామని అన్నారు.
40వేల కోట్ల బకాయి పెట్టిపోయారు..మేము చెల్లిస్తున్నాం. నిత్యం మా ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను. రేయింబవళ్ళు పనులు జరుగుతున్నాయి. సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31 కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పనిచేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తామని అన్నారు. నిమ్స్ హాస్పిటల్ 2వేల కోట్లతో నిర్మిస్తున్నాం వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు.

# డ్రగ్స్ పార్టీని భగ్నం చేసిన రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు

మొయినాబాద్ లో ఒక ఫార్మ్ హౌజ్ లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని పోలీసులు భగ్నం చేసారు. ఈ దాడుల్లో రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల 50 మందికి పైగా వారి వయస్సు 15,17 సంవత్సరాల గల మైనర్లు ఉన్నట్టు పోలీసుల సమాచారం. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామ రెవెన్యూ గల చెర్రీ వోక్స్ ఫార్మ్ హౌస్ లో రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు. ఈ పార్టీలో ఉన్నటువంటి యువతీ యువకులు గచ్చిబౌలి, మాదాపూర్, నార్సింగ్, కెపిహెచ్బి, కూకట్పల్లి, ప్రాంతాలకు చెందినట్టుగా గుర్తించారు. ఈ యొక్క పార్టీలో 50 మందికి పైగా మైనర్ విద్యార్థులు పాల్గొన్నట్టుగా సమాచారం. 14 మంది పైగా యువతులు, 35 మంది పైగా యువకులు ఈ డ్రగ్స్ పార్టీలో హాజరైన అయ్యారు. దాంట్లో డ్రగ్స్ పాజిటివ్గా ఇద్దరికీ నిర్ధారణ అయింది. ఫామ్ హౌస్ లో ఎలాంటి పర్మిషన్స్ లేకుండా 8 బాటిల్లు మద్యాన్ని, డీజే ను సీజ్ చేసారు పోలీసులు. పార్టీ నిర్వాహకులు కిషన్ తో పాటు మరొక ఐదు మందిపై కేసు నమోదు చేశారు. ఇంస్టాగ్రామ్ లో ట్రాప్ హౌస్ పేరుతో ఐడి క్రియేట్ చేసి నిర్వాహనికి ఆన్లైన్ ద్వారా ఒక విద్యార్థి 1300 డబ్బులు చెల్లించి పార్టీలో చేరవచ్చని నిర్వాహకుడు చెప్పాడు.

## సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పెదగంట్యాడ లో నిరసన

గాజువాక అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వ్యతిరేకంగా పెదగంట్యాడ గ్రామాలలో నిరసన మొదలైంది. 8వ తేదీన జరగబోయే ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమం పనులను స్థానికులు అడ్డుకున్నారు. సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సామాగ్రిని, భారీ కేడ్లను బయటకి పారేసారు. ఇప్పటికే గంగవరం కాలుష్యంతో తీవ్ర అనారోగ్యంతో పెదగంట్యాడ ప్రజలు అవస్థలు పడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మరో గుదిబండ మోపుతుంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు.. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నయ్య కుమారుడు పల్లా కార్తీక మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్ లో అదాని సంస్థ సిమెంట్ ప్యాక్టరీని అక్కడ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రిజెక్ట్ చేస్తే ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మద్దతు ఇవ్వడం అన్యాయం అని అన్నారు. ఇప్పటికే స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్ట్ కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే అంబుజా సిమెంట్ ప్యాక్టరీ పెట్టడం ఘోరం అని, అధికారులు పోలీస్, ఆర్మీ, ఫోర్స్ తీసుకొని వచ్చిన అంతే ధీటుగా వ్యతిరేకిస్తాం అని ఆయన పిలుపునిచ్చారు. ఇటువంటి సిమెంట్ ప్యాక్టరీ బదులు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రజలకి విషం ఇవ్వడం మేలు అని స్థానికలు వాపోయారు.

## శబరిమల విగ్రహాల బంగారం మాయం.. సిట్ దర్యాప్తునకు కేరళ హైకోర్టు ఆదేశం

కేరళ అక్టోబర్ 6 కేరళలోని సుప్రసిద్ధ శబరిమల దేవాలయంలోని ద్వారపాలకుల విగ్రహాల బంగారం మాయమవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. బంగారు పూత పూసిన రాగి పలకల నుంచి బంగారం మాయమవడంపై కేరళ హైకోర్టు తాజాగా సిట్ దర్యాప్తునకు ఆదేశించింది.ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు విజిలెన్స్ బృందం ఈ విషయంపై తన ప్రాథమిక దర్యాప్తుపై మధ్యంతర నివేదిక సమర్పించిన అనంతరం కేరళ హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలిచ్చింది. దర్యాప్తును గోప్యంగా నిర్వహించాలని, నివేదికను నేరుగా కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది.019లో ద్వారపాలకుల విగ్రహాలకు ఉన్న బంగారు పూత పూసిన రాగి పలకలను తాపడం కోసం తొలగించారు. దీని కోసం స్పెషల్ కమిషనర్ నుంచి కానీ, కోర్టు నుంచి కానీ ముందస్తు అనుమతి తీసుకోలేదు. కనీసం సమాచారం ఇవ్వలేదు. అప్పుడు వాటి బరువు 42.8 కిలోలు. కానీ ఈ రాగి పలకలు చెన్నైలోని ఓ సంస్థకు చేరేసరికి వీటి బరువు 38.258 కేజీలు మాత్రమే ఉంది. అంటే 4.54 కేజీల బంగారం తగ్గిపోయింది. ఓ భక్తుడి ద్వారా వాటిని చెన్నైకి పంపడం కూడా వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా తీవ్రమైన, వివరణ లేని వ్యత్యాసం అని పేర్కొంది.వాస్తవానికి ఈ ద్వారపాలకుల విగ్రహాలను 1999లో 40 ఏళ్ల వారంటీతో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ, కేవలం ఆరేళ్లకే తాపడంలో లోపాలు తలెత్తడంతో మరమ్మతులు చేపట్టాల్సి వచ్చింది. 2019లో ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మరమ్మతులు చర్యలు చేపట్టింది. అయితే, వారు స్పెషల్ కమిషనర్‌కు గానీ, కోర్టుకు గానీ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ బంగారు రేకులను తొలగించడం వివాదానికి కారణమైంది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు దర్యాప్తునకు ఆదేశించింది.

## బస్సునుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు



ఏలూరు బుట్టాయగూడెం మండలం రాజానగరం పంచాయతీ పాత రాజానగరం గ్రామానికి చెందిన గిరిజన మహిళ వెట్టి జయమ్మ కన్నాపురం నుండి పోలవరం వెళ్లే జంగారెడ్డిగూడెం బస్సు నుండి లక్ష్మీపురం వద్ద ఉన్న బ్రిడ్జి దగ్గర ప్రమాదవాసాత్తు డోర్ వద్ద నుండి క్రిందకి పడిపోయింది. బస్సు వెనుక టైర్లు కుడి మోచేతి మీదనుండి ఎక్కి వెళ్లడం వలన ఆమె చెయ్యి పూర్తిగా పాడైపోయింది. స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. ఉచిత బస్సు ప్రయాణం వలన ఒక బస్సులో పరిమితికి మించి ఆడవారిని ఎక్కించుకోవడం వలన ఇలా జరిగింది అని తోటి ప్రయాణికులు తెలియజేసారు. ఇరుకైన రోడ్డులో బస్సు డ్రైవర్ అతివేగం తో బస్సు నడపడం వల్ల సడన్ బ్రేక్ వేయడం వలన ప్రయాణికులు ఈ రోడ్డు మార్గం లో బస్సులు ఎక్కడానికి భయపడుతున్నారు.

## వేంపెంట గ్రామంలో స్మాట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు.



పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాంద్ర.శివానందా రెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య, మండల కన్వీనర్-జి.రవీంద్రనాథ్ రెడ్డి ల ఉత్తర్వుల మేరకు గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, టిడిపి నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మిరత్నమ్మ, యూనిట్ ఇంచార్జ్ ఆది రెడ్డి,రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, ఏ.చంద్రశేఖర్ గౌడ్, వెంకటరాముడు తదితర నాయకులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది వీఆర్వో మహబూబ్ బాషా తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత రెడ్డి, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కంభం. మోహన్ గౌడ్ లు మాట్లాడుతూ ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం, ఆధార్ కార్డు, పాన్ కార్డు సైజులో ఉండి, క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందన్నారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు వస్తాయన్నారు. ఇది జోబులో పెట్టుకోవడానికి కూడా అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్ఏలు మధు, తదితరులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### సీజేఐ గవాయ్‌పై షూ తీసి దాడి సుప్రీంకోర్టులో లాయర్ హల్‌చల్..

న్యూఢిల్లీ, అక్టోబరు 6 (న్యూస్ పల్స్) దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం నాడు నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. సీజేఐ బి.ఆర్. గవాయి ఎదుట ఒక లాయర్ హల్ చల్ చేశాడు. ఆ లాయర్ ఏకంగా సిజెఐ బీఆర్ గవాయ్ ఎదుట షూ తీసి దాడి చేయాలని ప్రయత్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది ఆ లాయర్‌ను బయటకు పంపడానికి ప్రయత్నించగా, బయటకు వెళ్తూ 'సనాతన్ కా అపమాన్ నహీ సహేగా హిందుస్థాన్' (సనాతన ధర్మాన్ని అవమానించడాన్ని హిందుస్థాన్ సహించదు) అనే నినాదం కూడా ఇచ్చారు. ఈ సంఘటన సుప్రీంకోర్టులో ఉదయం 11 గంటల ప్రాంతంలో జరిగింది. ఈ ఘటన తర్వాత సీజేఐ బీఆర్ గవాయ్ కోర్టులో ఉన్న న్యాయవాదులను వాదనలు కొనసాగించాలని కోరారు. ఇలాంటి విషయాలతో తాను ఏమాత్రం ప్రభావితం కానని స్పష్టం చేశారు. ఖజురహోలో ఏడు అడుగుల ఎత్తైన విష్ణు విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించడంపై ఇటీవల విచారణ జరిగింది. ఈ సందర్భంగా అపిఎ బీఆర్ గవాయ్ ఇటీవల ఒక కామెంట్ చేయగా.. దీనిపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. పిటిషన్‌ను తోసిపుచ్చుతూ అపిఎ, "వెళ్లి దేవుడిని ఏదైనా చేయాలని అడగండి. మీరు విష్ణువుకు గొప్ప భక్తుడని అంటున్నారు. కనుక వెళ్లి దేవుడ్ని ప్రార్థించండి. అది పురావస్తు ప్రదేశం కనుక ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అనుమతి ఇవ్వాలి" అని అన్నారు.ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో కలకలం రేపాయి. చాలా మంది నెటిజన్లు, హిందువులు సీజేఐ గవాయ్ మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు. రెండు రోజుల తర్వాత కోర్టులో ఈ వివాదంపై మాట్లాడుతూ, ప్రధాన న్యాయమూర్తి గవాయ్ తనకు ఎవరినీ అగౌరవపరిచే ఉద్దేశ్యం లేదని వాదించారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని...ఇది సోషల్ మీడియాలో చర్చకు దారితీసిందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సీజేఐ బీఆర్ గవాయ్‌కి మద్దతు తెలిపారు. ఏదైనా సంఘన జరిగితే అందుకు ప్రతిస్పందనలు తరచుగా సోషల్ మీడియాలో భిన్నంగా ఉంటాయని అన్నారు. న్యూటన్ లా ప్రకారం ప్రతి చర్యకు సమానమైన ప్రతిచర్య ఉంటుంది, కానీ ఇప్పుడు ప్రతి చర్యకు సోషల్ మీడియాలో సరికాని ప్రతిచర్య వస్తోంది సర్ అని సొలిసిటర్ జనరల్ అన్నారు. ఈ సంఘటనకు కారణమైన న్యాయవాది కోర్టులో జరిగిన పరిణామంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర ఆవేశంతో లాయర్ ఈ చర్యకు పాల్పడి ఉంటారని భావిస్తా అన్నారు.






## జిల్లా. ఎస్పీని కలిసిన టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు కడప జిల్లా ఎస్పీ కార్యాలయం లో కడప జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి అనంతరం బద్వేల్ నియోజకవర్గ సంబంధించి పలు విషయాలు కడప ఎస్పీ గారితో చర్చించారు.వారి వెంట బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును విరమించుకోవాలి :బిజెపి డిమాండ్



**హైదరాబాద్ అక్టోబర్ 6 ప్రజాబలం ప్రతినిధి:**మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, పేద, మధ్యతరగతి వర్గాలపై సిటీ బస్సు చార్జీల పెంచి భారం మోపిందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. .ఒక చేతితో ఇచ్చి, మరో చేతితో లాక్కోవడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ పాలసీ.రాబాద్-సికింద్రాబాద్‌లో సిటీ బస్సుల కనీస ఛార్జీని ఒక్కసారిగా రూ.10 పెంచడం పేద, మధ్యతరగతి ప్రజలపై నేరుగా భారం మోపుతోంది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్సు ఛార్జీల పెంపును రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

### మద్దూర్ ఘటనపై తక్షణ దర్యాప్తు, బాధితులకు రక్షణ కల్పించాలి బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గౌతం రావు



**హైదరాబాద్ అక్టోబర్ 6 ప్రజాబలం ప్రతినిది**నారాయణపేట జిల్లా, మద్దూర్ మండల కేంద్రంలోని ఓ కంటి ఆసుపత్రి నిర్వాహకుడు రాసిన 17 పేజీల సూసైడ్ నోట్ స్థానికంగా భయాందోళనకు గురిచేసిందని బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గౌతం రావు అన్నారు. పార్టీ క్కార్యలయం ,లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బాధితుడికి సంబంధించిన కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు ప్రకారం, దౌల్తాబాద్ మండలం బోడమర్రి తాండాకు చెందిన రమేశ్ నాయక్ గత నాలుగు రోజులుగా ఇంటికి రాకపోవడం, కుటుంబాన్ని తీవ్ర ఆందోళనలో ముంచిందన్నారు. ఈ దారుణ ఘటనను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా డీజీపీ కార్యాలయం సీరియస్‌గా తీసుకుని అన్ని సాక్ష్యాధారాలను సేకరించి తక్షణ సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు. మద్దూర్ నివాసి వర్ధ్ రాంచంద్రయ్య సూసైడ్ నోట్ మరియు పాత్లవత్ రమేశ్ నాయక్ వివరాల ప్రకారం, ఈ ఘటనలో ఆత్మహత్యకు ప్రేరేపించడం, శారీరక హింస, మోసం, బ్లాక్‌మెయిల్, కిడ్నాప్, భయపెట్టడం, బలవంతపు మతమార్పిడి (లవ్ జిహాద్), ఎస్సి/ఎస్టి, దూషణలు, హవాలా/నకిలీ బంగారు నాణేల లావాదేవీలు వంటి తీవ్ర నేరపూర్వక చర్యలు చోటుచేసుకున్నాయన్నారు.ఈ ఘటన రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా, ఆర్థిక మోసాలకు పాల్పడేలా ఉంది. కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా హత్యకేసు పరిధిలోకి తీసుకొని విచారణ చేపట్టాలని కోరుతున్నాం. అందుకే, కేసును పారదర్శకంగా, న్యాయపరంగా లోతైన దర్యాప్తు జరిపి, నిందితులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సాక్ష్యాల సేకరణలో భాగంగా బాధితుల సూసైడ్ నోట్, కాల్ రికార్డులు, బాండ్ పేపర్లు, నకిలీ బంగారు నాణేలు వంటి అన్ని సాక్ష్యాలను సీజ్ చేసి, యథాతథంగా పరిశీలించాలని, 302/306 ఐపిసి (హత్య / ఆత్మహత్యకు ప్రేరేపించడం), 420, 384, 365, 323, 153%ూ, 295ూ%ఐపిసి, ఎస్సి/ఎస్టి చట్టాల కింద కూడా కేసు నమోదు చేయాలని, మతమార్పిడి ఒత్తిడి, హవాలా లేదా నకిలీ లావాదేవీలు జరిగితే, కేంద్ర, రాష్ట్ర సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైతే ఉన్నతస్థాయి దర్యాప్తునకు సూచించాలని,బాధితుడు రమేశ్ నాయక్‌కు తక్షణ పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలి. భద్రతతో పాటు మానసిక- న్యాయ సహాయం అందించాలని,మద్దూర్ మండలంలో ఇదే రకమైన ఇతర బాధితులు ఉన్నట్లయితే, వారిని గుర్తించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, బాధితులకు తక్షణ న్యాయం చేయాలి. అన్ని ఇల్లీగల్ నెట్వర్క్‌లను వెలుగులోకి తీసుకుని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే నిందితులను అరెస్టు చేసి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీస్ మరియు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేసారు.

### బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా..

× కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల

× రెండు విడతల్లో ఎన్నికలు.. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్

× నవంబర్ 14న ఓట్ల లెక్కింపు..ఫలితాలు వెల్లడి

న్యూ డిల్లీ అక్టోబర్ 6 ( బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ గురించి ఇవాళ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఎన్నికల సంఘం మీడియా సమావేశాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బీహార్ ఎన్నికల తేదీలను ప్రకటించారు. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ వెల్లడించారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు తర్వాతే వీవీ ప్యాట్, ఈవీఎంల లెక్కింపు చేపట్టనున్నారు. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తోపాటూ దేశంలోని పలు రాష్ట్రాల్లో ఖాళీ ఏర్పడిన అసెంబ్లీ స్థానాల ఉపఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ప్రకటించారు.243 స్థానాలు కలిగిన బీహార్ అసెంబ్లీకి నవంబర్ 22తో గడువు ముగియనుంది. ఈలోగా కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన ఈసీ.. గడువులోగా ఎన్నికలు పూర్తిచేస్తామని ఇప్పటికే ప్రకటించింది. కాగా, 2020లో జరిగిన ఎన్నికల్లో మూడు విడతల్లో పోలింగ్ జరుగగా.. అంతకుముందు ఐదు విడతల్లో పోలింగ్ నిర్వహించారు. బీహార్‌లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ వెల్లడించింది. సెప్టెంబర్ 30న ఓటర్ల జాబితాను ప్రచురించింది.కాగా, ఎన్నికల ప్రక్రియలో నిష్పాక్షికత, పారదర్శకత కోసం తీసుకొచ్చిన 17 సంస్కరణలను బీహార్ ఎన్నికల నుంచే అమలు చేయనుంది. వీటిలో పోలింగ్ సందర్భంగా కొన్ని, ఓట్ల లెక్కింపు సమయంలో కొన్ని అమలవుతాయి. ఇకపై ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండరు. ప్రస్తుతం 1,500 మంది ఓటర్లు ఉంటున్నారు. తాజా సవరణతో బీహార్‌లో ప్రస్తుతమున్న 77,895 పోలింగ్ కేంద్రాలు 90,712కి పెరుగనున్నాయి.ఈవీఎంలపై తొలిసారి కలర్ ఫోటోల ను ప్రచురించనున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు చెందిన కలర్ ఫోటోలు, పేర్లు ఈవీఎం మెషీన్లపై ఉంటాయి. అభ్యర్థులను గుర్తించేందుకే ఈ మార్పులు చేసినట్లు వెల్లడించారు. ఎలాంటి ఫిర్యాదులకైనా 1950 నెంబర్‌కు ఓటర్లు డయల్ చేయొచ్చని సీఈసీ తెలిపారు. ఇక బీహార్ అసెంబ్లీ ఎన్నికల ద్వారా జరిగే అనేక కొత్త మార్పులను సీఈసీ ఇవాళ వెల్లడించారు.

# ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 06:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 61 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లొ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది గుల్ల రమేష్ పై జరిగిన దాడికి నిరసనగా




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ... గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది గుల్ల రమేష్ పై జరిగిన దాడికి నిరసనగా

న్యాయవాదులపై దినదినం పెరుగుతున్న దాడులను ఖండిస్తూ న్యాయవాద రక్షణచట్టం కొరకు డిమాండ్ చేస్తున్నట్టు న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, ఉపాధ్యక్షుడు నళినికాంత్, జాయింట్ సెక్రటరీ సత్యగౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రెడ్డిమల్ల ప్రకాశం,సదాశివ సీనియర్ న్యాయవాదులు కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్,గోవిందరావు, గడికొప్పుల కిరణ్, కుమార్,నగరు రవీందర్,షఫీక్, పద్మ,తాజోద్దీన్, ఆనందబాబు, గణేష్,రుమాన్, షెఫీక్,మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

## జిల్లా, డివిజన్, మండల స్థాయి కార్యాలయాల వారిగా అవగాహాన సదస్సులు

## అక్టోబర్ 5 నుండి 12వ తేది వరకు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మన చౌదరి



**ప్రజాబలం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6:** సమాచార హక్కు చట్టం -2005 వారోత్సవాలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లా, డివిజన్, మండల స్థాయి కార్యాలయాల వారిగా అవగాహాన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.

సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలలో భాగంగా ఈ నెల 5 నుండి 12వ తేది వరకు సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహాన సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో అన్ని కార్యాలయాలలో మరియు మున్సిపల్ కమీషనర్ కార్యాలయాలలోఈ అవగహాన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి తెలియజేయడమే కాకుండా, ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

## హైవేపై అదుపు తప్పిన కారు సూచిక బోర్డును ఢీ కొట్టిన వాహనం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 06 ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** వర్షం నీటిలో ప్రయాణిస్తున్న కారు, అదుపుతప్పి రహదారి పక్కనే గల, సూచిక బోర్డును, ఢీ కొట్టి నుజ్జయిన సంఘటన, చౌటకూర్ మండలం సరాపల్లి గ్రామ శివారులో, జాతీయ రహదారి సంగారెడ్డి అకోలా -నాందేడ్ 161,వ జాతీయ రహదారిపై చోటుచేసు కున్న సంఘటన లో, వాహన డ్రైవర్ తృటిలో తప్పించుకున్నాడు, వివరాల్లోకి వెళితే, మెదక్ జిల్లా రేగోడు మండలం, గజవాడ గ్రామానికి చెందిన, బందారు శంకర్, (టీఎస్ 15 ఎం జి 6644) నెంబర్ గల స్విఫ్ట్ డిజైర్, కారులో సంగారెడ్డి నుండి, తన స్వగ్రామానికి వెళ్తున్నాడు, ఈ క్రమంలో వర్షం పడటం, ఆ వర్షం నీటిలో నుంచి కారు వేగంగా ప్రయాణించడంతో, అదుపుతప్పి,పక్కనే ఉన్న, సూచిక బోర్డు స్తంభానికి బలంగా ఢీకొట్టింది, ఈ సంఘటనలో, కారుకు రెండు ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో, డ్రైవర్ శంకర్,కు ప్రాణాపాయం తప్పింది, విషయం తెలుసుకున్న,(ఎన్ఏచ్ఎఐ) పెట్రోలింగ్ వాహన సిబ్బంది, సంఘటన స్థలానికి చేరుకొని, ధ్వంసమైన కారు ను,రోడ్డుపై నుంచి తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు...

# దేశవ్యాప్తంగా బ్లాక్ స్థాయి అధికారుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలను నీతి ఆయోగ్ (NITI Aayog) సహకారంతో ప్రారంభించిన ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్




హైదరాబాద్లోని గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ జాతీయ సంస్థ (ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్), నీతి ఆయోగ్ సహకారంతో, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ABP) లో భాగంగా రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లను ఈ రోజు ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని డా. జి.నరేంద్ర కుమార్, ఐ.ఏ.ఎస్, డైరెక్టర్ జనరల్, ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ ప్రారంభించారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ శేఖర్ కార్యక్రమ లక్ష్యాలు, దిశా నిర్దేశం వివరించారు.

2023లో నీతియాయోగ్ ప్రారంభించిన ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన 500 బ్లాకులను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం కన్వర్జెన్స్, డేటా ఆధారిత ప్రణాళిక మరియు 40 సూచికల సంతృప్తి (సాచురేషన్) విధానం ద్వారా రూపుదిద్దుకుంది. ప్రస్తుతం ప్రారంభమైన ఈ రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలు బ్లాక్ స్థాయి అధికారుల (Block Level Officers) సామర్థ్యాలను పెంచి, కీలక పనితీరు సూచికలు (Key Performing Indicators) సాధించడాన్ని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఉన్నాయి.

నేటి (అక్టోబర్ 6) నుండి ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ దేశవ్యాప్తంగా ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, సామాజిక అభివృద్ధి మరియు ఆర్థిక చేర్పు (Financial Inclusion) అనే ఐదు ప్రధాన రంగాలపై ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించింది.



ఈ శిక్షణలు దేశవ్యాప్తంగా 9 కేంద్రాల్లో అక్టోబర్ 6 నుండి నవంబర్ 20, 2025 వరకు జరుగుతాయి. మొత్తం 126 శిక్షణా బ్యాచ్లలో సుమారు 5,000 మంది బ్లాక్ స్థాయి అధికారులు, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలోస్, బ్లాక్ ప్రముఖులు పాల్గొంటారు.

ప్రారంభ సభలో డైరెక్టర్ జనరల్ డా. జి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లక్ష్యాలను స్థాయిమట్టంలో కార్యరూపంలోకి తీసుకురావడంలో ఫీల్డ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. కన్వర్జెన్స్, ఇన్నోవేషన్ మరియు సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా సమగ్ర గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

"రియల్టైమ్ మానిటరింగ్, ఉత్తమ ఆచరణలను పునరావృతం చేయడం, స్థానిక పాలన బలపరచడం ద్వారా 'వికసిత్ భారత్ ఏ2047' దిశగా ముందుకు సాగాలి" అని ఆయన అన్నారు.

నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ శేఖర్ మాట్లాడుతూ, పాల్గొన్న అధికారుల గత విజయాలను ప్రశంసించారు. ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ రూపొందించిన ఈ విస్తృత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రశంసిస్తూ, సాచురేషన్ లక్ష్యాల సాధనకు లక్ష్యబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.


ఈ శిక్షణా మాడ్యూల్స్ ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ అధ్యాపకులు రూపొందించగా, నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ శేఖర్యోగ్ సహకారంతో తుది రూపం పొందాయి.

ఈ కార్యక్రమాన్ని డా. ఆర్.అరుణ జయమణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, మరియు డా. పి.కేశవరావు, హెడ్, %జ=ుజచీ%, ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ సమన్వయం చేస్తున్నారు.

గ్రామీణాభివృద్ధి రంగంలో సామర్థ్యవృద్ధి ద్వారా సమగ్ర, సుస్థిరాభివృద్ధి సాధనకు ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ చేపట్టిన మరో మైలురాయిగా ఈ కార్యక్రమం నిలిచింది.

# నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 :** నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ అన్నారు. సోమవారం జాతీయస్థాయి 51వ వెబినార్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం లోని రాజౌరి జిల్లా కలెక్టర్ అభిషేక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో జలసంచాయి జన భగీదారి కార్యక్రమంలో నీటి వనరుల ఆవశ్యకత, పరిరక్షణ బాధ్యతలపై చేపట్టిన చర్యల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జల మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ జల సంచాయి జన భగీదారి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు.దేశ వ్యాప్తంగా వివిధ జిల్లాలలో విజయవంతంగా అమలు చేసిన నీటి సంరక్షణ కార్యక్రమాల ప్రదర్శన, ఇతర అంశాలతో జాతీయ జల శక్తి శాఖ ఆధ్వర్యంలో వెబినార్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.జల సంరక్షణలో ప్రజలందరినీ భాగస్వామ్యులను చేయడం, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను 2 కోట్ల రూపాయల అవార్డుకు అర్హులయ్యారని తెలిపారు.దేశంలో జల సంరక్షణ కొరకు ప్రధానమంత్రి జల సంచాయి జన భగీదారి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... జిల్లాలోని 18 మండలాలలో 16 గ్రామీణ,2 పట్టణ ప్రాంతాల మండలాలు ఉన్నాయని,82 శాతం గోండ్వానా శిలలు,18 శాతం ఆర్కియన్ శిలలతో ఏర్పడి ఉందని తెలిపారు.జిల్లాలో సింగరేణి కాలరీస్, ఓరియంట్ సిమెంట్,ఇసుక మైనింగ్ రిత్యా ఎక్కువ నీరు అవసరం ఉందని, వర్షాధార పంటలు సాగు చేయడం జరుగుతుందని, వ్యక్తిగత,సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి సంరక్షణ జరుగుతుందని తెలిపారు.గత సంవత్సరం జిల్లాలో 43 వేల 545 ఇంకుడు గుంతలు,5 వేల 372 సామాజిక ఇంకుడు గుంతలు జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా భూగర్భ జల పరిమితి పెరిగిందని తెలిపారు.అటవీ పరిసర ప్రాంతాలలో బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా అటవీ జంతువుల నుంచి రక్షణే కాకుండా వర్షాకాలంలో నీటి సంరక్షణ కొరకు ఉపయోగపడుతుందని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో చెక్ డ్యాములు నిర్మించడం,చెట్లు నాటడం ద్వారా భూగర్భ నీటి స్థాయిని వృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఇంటికి 6మొక్కల చొప్పున పంపిణీ చేసి నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని,గత 3 సంవత్సరాలలో 45 లక్షల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.జిల్లాలో వరి,పత్తి పంట సాగు విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని,భూగర్భ జల స్థాయితో పాటు నీటి నాణ్యత పెరిగిందని తెలిపారు.జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళ గ్రూపుల ద్వారా సమావేశాలు నిర్వహించి భూగర్భ జల స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.దేశంలో మంచిర్యాల జిల్లాలో జల సంచాయి జన భగీదారి కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని,మిగతా జిల్లాలలో కార్యక్రమం అమలులో మంచిర్యాల జిల్లాను స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ జలమిషన్ డైరెక్టర్ తెలిపారు.వెబినార్ లో భాగస్వాములైన విద్యార్థులు జల సంరక్షణపై అడిగిన ప్రశ్నలకు సమాధానం అందించి,నీటి సంరక్షణపై మంచిర్యాల జిల్లా విద్యార్థులు కలిగి వున్న అవగాహన అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగం వెంటనే నిలిపివేయండి

## జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా అనిత



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 : జిల్లాలో చిన్నపిల్లలలో దగ్గును నియంత్రించేందుకు వినియోగించే కోల్డ్ రిఫ్ సిరప్ వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని జిల్లావైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత ఒక ప్రకటనలో తెలిపారు.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డి.జి.హెచ్.ఎస్.), తెలంగాణ రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ డైరెక్టర్ మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వెంటనే ఆపాలని, సిరప్ సంబంధిత నిల్వలు జిల్లాలో అందుబాటులో లేవని, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మాసిస్టులు, ఏజెన్సీలు తమ వద్ద సిరప్ నిల్వలు ఉన్నట్లయితే వెంటే సమాచారం అందించాలని తెలిపారు.తమిళనాడులోని కాంచీపురం జిల్లాకు చెందిన శ్రేసన్ ఫార్మా మే 2025 నెలలో తయారు చేసిన బ్యాచ్ నం.ఎస్ఆర్-13 నుండి వచ్చిన కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వలన చిన్న పిల్లలలో అనారోగ్య సమస్యలు రావడంతో ఈ మందు నిషేధించడం జరిగిందని, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో అనేక మంది పిల్లల మరణానికి కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగంతో సంబంధం ఉండటంతో ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం నమోదు చేసుకున్న అన్ని ఆసుపత్రులు, ఫార్మసీ కేంద్రాలు, చిన్నపిల్లల వైద్యులు, ప్రైవేట్ వైద్యుల వద్ద కోల్డ్ రిఫ్ సిరప్ లు ఉండరాదని,సిరప్ నిల్వలు కలిగి ఉన్న వారు జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో / టోల్ ఫ్రీ నం.1800 599 6969 లో వివరాలు అందించాలని తెలిపారు.జిల్లాలోని ప్రభావిత బ్యాచ్ సిరప్ నిల్వలను గుర్తించి, నిలిపివేయడానికి ఫార్మసీలు,హోల్ సేల్ వ్యాపారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తమ పరిధిలోని గ్రామాలలో ఉన్న ఫార్మసీల వద్ద ఉన్న సిరప్ ల వివరాలు తీసుకోవాలని తెలిపారు.2 సంవత్సర ల వయస్సు లోపు గల పిల్లలకు ఎలాంటి దగ్గు మందుల వినియోగానికి వైద్యులు సూచించరాదని, తల్లిదండ్రులు పిల్లల వైద్య నిపుణుల సూచన ద్వారా మాత్రమే మందులను వినియోగించాలని, ఫార్మాసిస్టులు / డ్రగ్గిస్ట్ లు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పత్తి విక్రయంలో రైతులు కపాస్ కిసాన్ యాప్ వినియోగించాలి

## జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.చంద్రయ్య




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 : జిల్లాలోని రైతులు పత్తివిక్రయించేందుకు కపాస్ కిసాన్ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారులు షహబుద్దీన్, అశ్వక్ అహ్మద్ లతో కలిసి మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శులకు కపాస్ కిసాన్ యాప్ వినియోగం, రైతుల వివరాల నమోదు, పత్తి విక్రయం అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 2025- 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తివిక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని / రంగు మారిన / వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని, రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర,కంటి స్కాన్,మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు.ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్ పట్టి ఫోటో దిగాలని తెలిపారు.బి బి బన్నీ/బ్రహ్మ పత్తి పింజ రకానికి మద్దతు ధర క్వింటాల్ కు 8 వేల 110రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని,బి బి ప్రత్యేక రకానికి 8 వేల 60 రూపాయలు,మెక్ రకానికి 8 వేల 10 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం ధ్రువీకరణ చేయాలని,పత్తిలో తేమ శాతం,కనీస మద్దతు ధర, నిబంధనలు తెలిసేలా గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఇతర రాష్ట్రాల నుండి పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సి.సి.ఐ.కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోకి అనుమతించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఋ

# రాష్ట్రపతి అవార్డు అందుకున్న స్వచ్ఛంద సేవకుడు.



వేములవాడ టౌన్, (ప్రజాబలం), భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ముద్దుబిడ్డ. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లె గ్రామానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగపల్లి మల్లేశం-భాగ్య దంపతుల కుమారుడు వంగపల్లి మని సాయి వర్మ సిఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు. నేషనల్ సర్వీస్ స్కీం స్వచ్ఛంద సంస్థలో చేరి అత్యంత ప్రతిభ కనబరిచి సమాజసేవలో అద్భుతంగా కృషి చేసినందుకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సోమవారం రోజున ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మరియు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. యువత మరెన్నో మంచి పనులు చేసి రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని వారు ఆకాంక్షించారు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మరి కుల సభ్యులు మని సాయివర్మను అభినందించారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం.




వేములవాడ టౌన్, (ప్రజాబలం), ఆర్ఎస్ఎస్ వేములవాడ కంద పద సంచలన్ లో ఆర్ఎస్ ఎస్ కరీనగర్ మండల ఏ ప్రభారి విశ్వకాంత్ ఉపాధ్యాయులు జక్కుల సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు

ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ పురవీధుల గుండా ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పద సంచలన్ జరిగింది. అనంతరం స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్ఎస్ఎస్ కరీంనగర్ మండల ఏక్ ప్రభారి జక్కుల సత్యనారాయణ మూర్తి పాల్గొని




ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925వ సంవత్సరంలో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దీక్ష భక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుంది అని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జన జాగరణ చేపట్టబోతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మరియు పరిసర గ్రామాల స్వయం సేవకులు మరియు వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు కంద కార్యవాహ కొండ పుల్లారెడ్డి తెలిపారు.

# వేములవాడలో డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో ఉచిత ఫైబ్రోసిస్ స్కాన్ శిబిరం.




వేములవాడ టౌన్, (ప్రజాబలం), వేములవాడ పట్టణంలో గల డాక్టర్ మనోహర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ బుధవారం ఉదయం పదిగంటల నుండి నిర్వహించబడనున్న ఫైబ్రోసిస్ స్కాన్ అనేది ఒక సాధారణ నొప్పిలేని ,సూదులు అవసరంలేని పరీక్ష. ఈ పరీక్ష ద్వారా కాలేయం ఆరోగ్య పరిస్థితిని కచ్చితంగా అంచనా వేయవచ్చు. ముఖ్యంగా కొవ్వు కాలేయ వ్యాధి సిరోసిస్ మద్యపానం వల్ల వచ్చే కాలేయ సమస్యలు ఊబకాయం, క్రానిక్ హెపటైటిస్ బి %c% సి, ఇతర కాలయ సమస్యలను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. ఈ పరీక్షను ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, మద్యపానం అలవాటు ఉన్నవారు, ఫ్యాటి లివర్ సమస్యతో బాధపడుతున్న వారు, ఊబకాయం కలిగిన వారు తప్పక చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ శిబిరాన్ని డాక్టర్ కే. మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్లు 9000521404,9000584510. కాలేయాన్ని కాపాడుకోవడానికి ఈ అవకాశాన్ని వేములవాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని వైద్యులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో వాదనలు వినిపించాలి

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



హైదరాబాద్ అక్టోబర్ 6(ప్రజాబలం ప్రతినిధి: లంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.హైకోర్టులో అదే అంశంపై కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు సుప్రీంకోర్టు, ముందుగా హైకోర్టులో వాదనలు వినిపించాలి అని చెప్పడం సహజ ప్రక్రియ అని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుఅన్నారు. అయితే కాంగ్రెస్ మంత్రులు పెద్ద హడావుడి చేసి ఏదో సాధిస్తామంటూ తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళ్లారు.దీనిపై రాజకీయంగా ప్రయత్నిస్తూ, "ఏదో సాధించాం" అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూర మన్నారు.కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, హైకోర్టులో న్యాయనిపుణులతో వాదనలు వినిపించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.సుప్రీంకోర్టులో డిస్మిస్ కావడానికి కారణం హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటం మాత్రమే.బీసీలకు 42% రిజర్వేషన్లు కావాలని బిజెపి మొదటినుండి కోరుతోంది. అందుకు మద్దతు ఇచ్చాం, కట్టుబడి ఉన్నామన్నారు.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి ఎంపికకు ముగ్గురు సభ్యులతో కమిటీన

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికకు అభ్యర్థి ఎంపికకు అభిప్రాయాలు సేకరించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశ మన్నారు.ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ఎం. ధర్మారావు, మాజీ ఎంపీ రాములు, కోమల అంజనేయులు ఉన్నారు.కమిటీ ద్వారా పార్టీ నాయకుల అభిప్రాయాలను సేకరించి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేసి ప్రకటిస్తాం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు.

# బిజెపి పార్టీ ఆందోల్ లో- జోగిపేట లో అలై బలై కార్యక్రమం

## జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు







**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ( అక్టోబర్ 06 ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** అమలు కాని హామీలతో రేవంత్ రెడ్డి, ప్రభుత్వం, ప్రజలను మోసం చేస్తే, గత పది సంవత్సరాలలో అధికారంలో ఉన్న (బిఆర్ఎస్ ) రాష్ట్రంలో ఉన్నదంతా దోచుకుందని, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్రావు ధ్వజమెత్తారు, జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బీబీ పటిల్, ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం సంగుపేట,వద్ద గల, ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం,ఏర్పాటు చేసిన, అలై భలై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, అధికార ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు గుప్పించారు, అందోల్, మండలం సంగుపేట,వద్ద గల, ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి ప్రభుత్వం, దసరా, సందర్భంగా అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, రామచంద్ర రావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు, మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, ఈ కార్యక్రమానికి బిజెపి నేతలు, ముఖ్య కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు, ముందుగా రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం పలికారు, అనంతరం గజమాలతో సత్కరించారు, అక్కడ నుండి ప్రధాన రహదారి గుండా పాదయాత్రగా బయలుదేరి,సభా ప్రాంగణానికి చేరుకున్నారు, సభా ప్రాంగణం పై ఏర్పాటు చేసిన,దేవతా మూర్తుల చిత్రపటాలకు ముందుగా పూజలు చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నుండి బిజెపి పార్టీలోకి పలువురు కార్యకర్తలను, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, కండువా కప్పి స్వాగతం పలికారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, పోతుల బొగుడ చంటి ప్రభువు, తో పాటు తన కుమార్తె చంటి జైకను, అలాగే రాయికోడ్, మాజీ ఎంపీపీ సిర్గాపూర్ మొగులప్ప, తన కార్యకర్తలతో పాటు పార్టీలో చేరారు, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ, అందోల్ నియోజకవర్గం లో తొలిసారి, బిజెపి పార్టీ నేతృత్వంలో అలై బలై కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని గెలిపించాలని, అధ్యక్షులు రామచంద్రరావు, ప్రజలకు పిలుపునిచ్చారు, పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న,(బీ ఆర్ఎస్ )పార్టీ దోచుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవడానికి డబ్బులు లేక పోవడంతో, బాధ పడుతుందని, ఎన్నికల్లో అబద్ధపు హామీలను ఇచ్చి మోసం చేసిందని, విమర్శించారు, దోచుకోవడానికి అధికారంలోకి రావాలన్నది, కాంగ్రెస్ (బీఆర్ఎస్ )పార్టీల లక్ష్యమని అన్నారు, ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వేల ఎకరాల పంటలు నాశనం అయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం పంటల నష్టపరిహారం ఇవ్వడంలో, నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు, రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించాలెని పరిస్థితి ఉందన్నారు, రాష్ట్రంలో అధర్మ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు, ఓటు కేసుల పేరుతో, స్థానిక సంస్థల, ఎన్నికలు పెట్టడంలో, రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు, బీసీలకు 42, శాతం,రిజర్వేషన్లపై, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందన్నారు, బిజెపి, 42,శాతం రాష్ట్రంలో ఇవ్వడానికి కట్టుబడి ఉందన్నారు, కేంద్రంలో 27, మంది బీసీ,మంత్రులు ఉన్నారని, రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారని ఆయన ప్రశ్నించారు, బీసీ కమిషన్కు రాజ్యాంగ హోదా కల్పించింది, మోడీ ప్రభుత్వం అన్నారు, గత( బి ఆర్ ఎస్) పాలనలో కేంద్ర ఫైనాన్స్ నిధులను, దారి మళ్లించడంతో, సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి, వచ్చిందన్నారు, రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం, 12,లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని, ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, రాష్ట్రంలో మాలుమూల గ్రామాలలో, రోడ్లు అస్తవ్యస్తంగా తయారైన, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న, ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ స్థానాల్లో, మెజార్టీ సీట్లను, గెలుచుకొని, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, గిఫ్టుగా ఇస్తామని, ఆయన ధీమా వ్యక్తం చేశారు,( బీ ఆర్ఎస్ )కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో, ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా నాయకులు సంగప్ప, రాద కృష్ణ దేశ్ పాండే, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సీనియర్ నాయకులు, ప్రభాకర్ గౌడ్, వెంకట నరసింహారెడ్డి, అనంతరావు కులకర్ణి, జోగినాథ్, పల్వట్ల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్ రావు, గాజులఅనిల్, వెంకటేశం, ప్రభాత్, రాములు, భూమయ్య, వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

# బీసీల రిజర్వేషన్ల అమలుకు, ఎన్నికల నిర్వహణకు అడ్డుపడడం సరైంది కాదు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఇంటింట కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం ఉన్నట్లుగా తేలిన దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, గతంలో ఉన్న సుప్రీంకోర్టు విధించిన పరిమితిని పెంచి ప్రత్యేక 9 జీవో ను జారీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించగా, జీవో 9 ద్వారా రిజర్వేషన్లను పెంచడం చట్ట విరుద్ధమైన నిర్ణయమని, జీవో 9ని రద్దు చేయాలని కోరుతూ, కొంతమంది బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకులు హైకోర్టులో, సుప్రీంకోర్టులో కేసులు వేయడం జరిగిందని, సుప్రీంకోర్టులో సోమవారం రోజు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన కేసును పరిశీలించి, హైకోర్టులో ఇట్టి కేసు విచారణలో ఉన్నందున విచారణ కొనసాగించలేమని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పిటిషన్ తిరస్కరించారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన పిటీషన్ సోమవారం రోజున సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తిరస్కరించడంతో ఇటు ప్రభుత్వం, అటు బీసీ వర్గాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయు ఆశావాహులు ఊపిరి పీల్చుకున్నారని, ఈనెల 8వ తేదీన తెలంగాణ హైకోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన మరో కేసు విచారణలో ఉన్నదని, అట్టి కేసు బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా తీర్పు వచ్చేలా, ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రభుత్వంతో పాటు అఖిలపక్షం తీవ్రంగా కృషి చేయాలని, ప్రభుత్వం కోర్టుల ద్వారా న్యాయపోరాటం ఒకవైపు, రాజకీయంగా అఖిలపక్షంతో ఢిల్లీలో పోరాటం మరోవైపు కొనసాగించాలని పొలాస నరేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బీసీల న్యాయపరమైన హక్కులను అడ్డుకోవాలని చూడడం సమంజసం కాదని, 56.33 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే తప్పేలా అవుతుందని నరేందర్ బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులను సూటిగా ప్రశ్నించారు. బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర ఫలాలు సక్రమంగా అందక, రాజకీయంగా, ఆర్థికంగా, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో తీవ్ర నష్టం జరుగుతున్న దృష్ట్యా, బీసీ హక్కుల సాధనకు, వాటి అమలుకు అడ్డు పడవద్దు అని నరేందర్ విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల అమలుకు అడ్డుపడితే, తెలంగాణ రాష్ట్ర సాధనల మరో బీసీ ఉద్యమం నువ్వెత్తిన ఎగసిపడుతుందని నరేందర్ హెచ్చరించారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలే టిఆర్ఎస్ పార్టీ విజయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 6 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: మర్పల్లి /కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి 22 నెలలు కావస్తున్న ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయింది గ్రామీణ ప్రాంతాలలో అస్తవ్యస్తమైన పరిపాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆనాడు కెసిఆర్ పాలనలో పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమాలతో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ మంచినీటి సమస్యను తీర్చి 24 గంటల కరెంటు వీధి వీధినా సీసీ డ్రైనేజీ లు, అండర్ డ్రైనేజీలు నిర్మించి సిసి రోడ్లు వేసి ప్రజలు ఏదైతే కోరుకున్నారో ఆ రకమైన పరిపాలన అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుంది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానల తో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేస్తుంది ముఖ్యంగా వృద్ధులకు 4000 పెంచెను 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు ప్రతినెల 2500 రైతులకు ఎకరాకు 15000 రూపాయలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచితంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము చదువుకుంటున్న మహిళలకు స్కూటీలు, ఈ విధంగా అమలు కాని హామీలు ఇచ్చి, ప్రజలతో ఓట్లు వేసుకొని మోసం చేసినటువంటి,కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కర్ర కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు,ఈ విషయము తెలుసుకొని స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడానికి భయపడుతున్నటువంటి పరిస్థితి, కోర్టు ఇచ్చిన మొట్టె కాయల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ముందుకొస్తున్న ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ వంకతో ఎన్నికలను వాయిదా వేసే ప్రయత్నం చేస్తున్నారు,గ్రామ గ్రామాన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించి, డిపాజిట్స్ రాకుండా ప్రయత్నం చేయాలని, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, ఈ సందర్భంగా మర్పల్లి మండలం బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు దేవరదేశి అశోక్,తెలియజేశారు అదే విధంగా మర్పల్లి మండలంలో అన్ని గ్రామాల ఎంపీటీసీలను అన్ని గ్రామాల సర్పంచులను ఎంపీపీని జడ్పిటిసిని కైవసం చేసుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు

# వేములవాడ రెండవ బైపాస్ లో కొండచిలువ కలకలం.

## భారీగా గుమ్మి కూడిన జనాలు.

## సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డు ధోబిఘాట్, ఆహా ఏమి రుచి హోటల్ ప్రక్కన సాయంత్రం సమయంలో భారీ కొండచిలువ ప్రత్యక్షమై కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రక్కనగల మూల వాగు నుండి కొండచిలువ రెండవ బైపాస్ రోడ్డు వైపు వస్తుండగా స్థానికులు గుర్తించినట్లు తెలిపారు. భారీ కొండచిలువ కనబడడంతో రెండవ బైపాస్ నుండి వెళ్లే ప్రజలు, వాహనదారులు పెద్ద ఎత్తున గుమిగూడారు. సంఘటన స్థలానికి వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు చేరుకొని సంబంధిత ఫారెస్ట్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. వేములవాడ పట్టణంలో ఎన్నడు చూడని భారీ కొండచిలువ ప్రత్యక్షం కావడంతో ప్రజలలో కలకలం మొదలైంది.

# నవాబ్ పేట రైతుల నిరసన, ఆరెస్టు

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల్ కేంద్రంలోని ఆర్ఆర్ఆర్ రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని రైతులు ధర్నాకు దిగారు. భూసేకరణలో ప్రభుత్వం అలైన్ మెంట్ మార్పు వల్ల ఇబ్బందులు పడుతున్నమని నిరసనకారులు అన్నారు. సోమవారం నాడు హైదరాబాద్ లోని హెచ్ఎండిఏ కార్యాలయం ఎదుట ధర్నాకు సిద్ధమైన రైతులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసారు. ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్ ఘటన స్థలానికి చేరుకొని రైతుల పట్ల కాంగ్రెస్ చేస్తున్న న మోసాలనుండి రైతులను కాపాడుకుంటామని అన్నారు. అన్నివిధాలుగా రైతులకు అండగా ఉంటామని తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com